

0933520440
09305978486
09794359502

PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 42 విశాఖపట్నం, 19 నవంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## కొత్తవలస రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు బిజెపి ఎంపి మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోనల్ రైల్వే కన్సల్టేటివ్ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కొత్తవలస రైల్వే స్టేషన్ ను సందర్శించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు.

ఇటీవల కొత్తవలస నుండి 10 కిమి దూరంలో కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై తాను చర్చించిన నేపథ్యంలో తరువాత రైల్వే శాఖ తీసుకున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జీవీఎల్ కొత్తవలస స్టేషన్ ను సందర్శించారు.

అక్కడి సిగ్నలింగ్ వ్యవస్థను, రైల్వే స్టేషన్‌లోని ప్రయాణీకుల సౌకర్యాలను, పూర్తిస్థాయిలో పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదం తరువాత తీసుకున్న జాగ్రత్తలను, ట్రాక్ లపై రైళ్లకు మధ్య డిపార్టుమెంటు వారు మెయింటైన్ చేసే దూరాన్ని, సమయాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

గత ప్రభుత్వాల్లో లా కాకుండా ఇటువంటి ప్రమాదం సంభవించినప్పుడు ప్రధాని మోడీ గారు వెంటనే స్పందించి 24 గం. ల లోపు ప్రమాద బాధితులకు

(మిగతా 2లో)

## రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఇందులో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న వైద్యులకు, సిబ్బందికి సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన శనివారం జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ.టి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని ప్రతి గృహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు పరీక్షలు నిర్వహించి రోగులను గుర్తించి, వారికి అవసరమైన వైద్యాన్ని, శస్త్రచికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేసి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని తెలిపారు. నవంబర్ 3వ తేదీ నాటికి ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని ఒక కోటి పది లక్షల గృహాలను సందర్శించడం జరిగిందని, వచ్చే మాసంతో ముగియ నుందని అన్నారు. ఇది నిరంతర కార్యక్రమమని, మరలా జనవరి నుండి మండలాల వారీగా వైద్యులను పంపి కొనసాగనున్నట్లు తెలిపారు.అనంతరం వ్యవసాయ శాఖను సమీక్షిస్తూ సెప్టెంబర్ మాసానికి సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైనందున అనకాపల్లి జిల్లాలోని ఏడు మండలాలను కరువు మండలాలుగా గుర్తించి, ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. అయితే అక్టోబర్ నాటికి అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదుకావడంతో పంటలు దెబ్బతిన్నాయని, కావున ఈ రెండు

(మిగతా 2లో)

## ఏటీఎం మోసగాళ్లు అరెస్ట్



### ఏటీఎంల వద్ద ఆన్‌లైన్ యాప్స్‌తో రూ. 5 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

ఏటిఎం సెంటర్ల వద్ద అమాయక ప్రజలే టార్గెట్ గా స్మార్ట్ దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు బెజవాడ పోలీసులు. పెద్దగా ఆన్లైన్ పేమెంట్స్ పై అవగాహన లేని పబ్లిక్ నే టార్గెట్ చేసి బురిడీ కొట్టించి వారి వద్దే నగదు దొంగిలిస్తున్నరు ఈ కేటుగాళ్లు. విజయవాడ సిటీ వ్యాప్తంగా వివిధ ఏటిఎం సెంటర్ల వద్ద కాపు కాస్తు అక్కడికి వచ్చే అమాయకులని టార్గెట్ చేసి.. వారి దృష్టిని మళ్లించి, నగదు కాజేస్తున్నారు ఈ ఇద్దరు.

ఏటిఎం సెంటర్ల వద్దకు నగదు డ్రా చెయ్యటానికి వచ్చే వారికి మా ఎటిఎం కార్డు పనిచేయడం లేదని డబ్బులు చాలా అత్యవసరం అని నమ్మిస్తారు. నాలుగు కాకమ్మ కబుర్లు చెప్పి లిక్విడ్ క్యాష్ ఇస్తే phone pay/ paytm చేస్తాం అంటారు. spoof paytm అనే ఒక ఆండ్రాయిడ్ అప్ ద్వారా తప్పుడు ట్రాన్సక్షన్ స్టేట్మెంట్ సృష్టించి అది

(మిగతా 2లో)

## డిసెంబరు 15న నగరంలో 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యువతీ, యువకులను, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పిలుపునిచ్చారు. వీఎంఆర్డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్రీడల సజావు నిర్వహణకు, విజయవంతానికి అందరూ కలిసి రావాలని, వీలైనంత ఎక్కువ మంది యువతను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అధిక మందికి క్రీడల్లో చోటు కల్పించాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలని జిల్లా క్రీడా అధికారిణికి సూచించారు. క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

డిసెంబర్ 15, 2023 నుంచి జనవరి 26, 2024 వరకు ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విశాఖపట్టణం వేదిక కానుందని ఈ సందర్భంగా తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్యాటగిరీల్లో క్రీడా పోటీలు ఉంటాయని, 15 ఏళ్లు దాటిన యువతీ, యువకులు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వాలంటీర్లు, ముఖ్య విధుల్లో భాగస్వామ్యం అయిన సచివాలయ ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అయిదు రకాల క్రీడల్లో పోటీలు జరుగుతాయని అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. పోటీల సజావు నిర్వహణకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక కమిటీలు నియమిస్తామని, ప్రత్యేక

(మిగతా 2లో)

## గాజువాక జోన్ అభివృద్ధి పనులపై కమిషనర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర పరిధిలో గల గాజువాక జోన్ (6వ జోన్) అభివృద్ధి పనులపై గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన ఆ జోన్ కార్పొరేటర్లు, జివిఎంసి అధికారులతో కలసి జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గాజువాక జోనల్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, గాజువాకలో గల 17 పంచాయితీలు జివిఎంసిలో విలీనం అయినప్పటి నుండి సుమారు 10 సంవత్సరాల నుండి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరగలేనందున పలు ప్రధాన సమస్యలు ఇప్పటికి పెండింగులో వున్నాయని జివిఎంసి కమీషనర్ కు తెలిపారు. 20 వార్డు లు గల గాజువాక అభివృద్ధి చాలా వెనుకబడి వుందని, భారీ వర్షాలకు పెద్ద గెడ్డలు పొంగి పొర్లడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రదానంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎక్కువ ఆదాయం గాజువాక నుండే జివిఎంసికి చేకూరుతుందన్నారు. గాజువాకలో పలు రోడ్లు, కాలువలు, పార్కు, స్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు ఇప్పటికే జివిఎంసి కల్పించవలసి వున్నదని, ఆ దిశగా గాజువాక ప్రాంత జివిఎంసి కార్పొరేటర్ లు వారి వారి వార్డులలో సమస్యలను విన్నవించుకొనుటకు ఈ రోజు ఈ సమావేశానికి రావడం జరిగినదని కమీషనర్ కు శాసన సభ్యులు తెలిపారు. ఈ రోజు గాజువాక కార్పొరేటర్ లు తెలుపుతున్న సమస్యలను పరిష్కరించమని శాసన సభ్యులు కమీషనర్ ను కోరారు.

అనంతరం కమీషనర్ స్పందిస్తూ, గాజువాకలో అభివృద్ధి పనులను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న పలు పనులను పరిష్కరించాలని, అవసరమగు చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని గాజువాక శాసన సభ్యులు తనకు పలుమార్లు కలసి సమస్యలను పరిష్కరించమని కోరడం జరిగినదని కార్పొరేటర్లకు కమీషనర్ తెలుపుతూ

(మిగతా 2లో)

## ఋషి పరంపరను మరిస్తే మనుగడ ఉండదు



### విజ్ఞాన్ దేవ్ మహరాజ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచం యావత్తు ఋషి పరంపరకు సంబంధించిన మానవులతోనే నిండి ఉందని, మానవ జన్మ మూలాలను తెలుసుకోగలిగిన వారు మాత్రమే పరమాత్మను తెలుసుకొని ఆయన వైపు పయనించగలుగుతారని విహంగవేద స్వర్వేద్ ప్రస్తుత పీఠాధిపతి విజ్ఞాన్ దేవ్ మహరాజ్ అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జరుగుతున్న అఖండ జ్ఞాన యజ్ఞ పర్యటనలో భాగంగా ఆయన శనివారం విశాఖ నగరానికి విచ్చేశారు. సంత్ పరివార్ విహంగం యోగా సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

సాయంత్రం 6 గంటలకు నగరంలోని స్మార్ట్ ఇన్ గెస్ట్‌హౌస్‌లో జరిగిన ఆధ్యాత్మిక సభలో విజ్ఞాన్‌దేవ్ జీ మాట్లాడుతూ సృష్టియావత్తూ పరమేశ్వర అధీనం అని పరమాత్మ యొక్క సద్భావనను అర్థం చేసుకోగలిగిన వారే యోగులు, ఋషులు, సత్‌పురుషులుగా విజయం సాధించగలరని అన్నారు. ప్రాపంచిక చింతనలో మనుషులు మానవ మనుగడకే ముప్పు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని, వారు తమ ఆలోచనా విధానాలను మార్చుకోవలసి ఉంటుందని అన్నారు. నిరంతర శ్రమకు, పరోపకారానికి సూర్యచంద్రులే నిదర్శనమని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరై విజ్ఞాన్ దేవ్ మహరాజ్‌ను ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు సుశీల్ ఓఝా, కపిల్ అగర్వాల్, కమల్ జీ బైద్, రాఘవేంద్ర మిశ్రా తదితరులు స్వామీజీని సత్కరించారు. స్మార్ట్ ఇన్ గెస్ట్‌హౌస్ యజమాని అన్నే బాబ్జి స్వామీజీ, జీవీఎల్ నరసింహారావులను స్వాగతించారు.

## శ్రద్ధాంజలి



**శ్రీ అయ్యగారి లక్ష్మణరావు గారు**
**ఛైర్మన్ : లేబెన్స్ హెల్ఫే**
(శ్రీమతి టి.సరస్వతీ దేవి గారిచే స్థాపించబడిన మానసిక దివ్యాంగుల పాఠశాల)

**శ్రీ అయ్యగారి లక్ష్మణరావు గారు 18-11-2023 శనివారం ఉదయం అకస్మాత్తుగా పరమపదించారని తెలియజేయుటకు విచారిస్తున్నాము.**

అంత్యక్రియలు తేది : 19-11-2023 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సెక్టార్-11, ఎంవీపీ కోలనీ, ఎదురుగా ఏఎస్ రాజా స్పోర్ట్స్ గ్రౌండ్, శ్మశాన వాటిక యందు నిర్వహించబడునని తెలియపరచుచున్నాము.

**ఇట్లు**

| పెద్ద కుమార్తె, పెద్ద అల్లుడు | చిన్న కుమార్తె, చిన్న అల్లుడు |
| --- | --- |
| లక్ష్మీ సూర్య శ్రీ, జి.కె.మూర్తి | జయసుధ, |
| సెల్: 9704635044 | కళ్యాణ్ చక్రవర్తి |

విశాఖ సమాచారమ్
ఆదివారం 19-11-2023

# ఊబకాయం తగ్గించవచ్చు

**సులభ యోగాలు** -

దేహశ్రమ అధికంగా చేయుట , మైధున ప్రక్రియ ఎక్కువ చేయుట .

అధిక దూరం నడవడం , జాగరణ చేయుట అనగా తక్కువ సమయం నిద్రించుట .

యావలు , చామలు వంటి సిరిధాన్యాలు వాడవలెను. నీరు ఎక్కువుగా ఉన్న అన్నము భుజించటం.

ఉదయాన్నే తేనెతో గోరువెచ్చని నీటిని తాగవలెను.

ఉదయాన్నే వేడి అన్నంగాని గంజి గాని తాగవలెను.

చవ్యము , జీలకర్ర, శొంటి, మిరియాలు , పిప్పిళ్లు , ఇంగువ, సౌవర్చ లవణం , చిత్రమూలం వీటిని సత్తుపిండి, నీరు, మజ్జిగ యందు కలిపి తీసికొనవలెను.

వాయువిడంగములు, శొంటి, యవాక్షారం , ఎర్రచిత్రమూలం, యావలు , ఉసిరిక రసం వీటి చూర్ణాలను మజ్జిగతో కలిపి సేవించినను శరీరం నందు కొవ్వు కరుగును.

త్రికటు చూర్ణం అనగా శొంటి, పిప్పళ్లు, మిరియాలు సమాన బాగాలుగా తీసుకుని మెత్తటి చూర్ణం చేసుకుని ఆ చూర్ణమును ఆహారం తీసుకున్న తరువాత ఒక పావు స్పూన్ మజ్జిగ లో కలిపి ఉదయం , రాత్రి సమయాలలో తీసికొనవలెను.

మారేడు లేత ఆకులను తీసుకుని నూరి ఉదయం , సాయంకాల సమయాలలో శరీరానికి బాగా పట్టించి ముఖ్యంగా చంకలు , గజ్జలు వంటి బాగాలలో పట్టించి గంట సమయం తరువాత స్నానం చేయుచున్న శరీరంలోని కొవ్వు పేరుకొని పోవడం వలన శరీరం నుంచి వచ్చు దుర్గంధం హరించును .

గోమూత్రం ప్రతినిత్యం 10ml నుంచి 15ml వరకు ఒక కప్పు నీటిలో ఉదయం , సాయంత్రం తీసుకొనుచున్న శరీరం సన్నబడును.

ఒబేసిటీ తగ్గించుకొనుటకు ఔషధ సేవన ఒక్కటే సరిపోదు . మనం తినే ఆహారంలో కూడా మార్పులు చేసుకోనవలెను .

**పాటించవలసినవి** -

పాతబియ్యం , వెదురు బియ్యం, చామలు , కొర్రలు , ఆళ్ళ , జొన్నలు , యావలు , ఉలవలు, పెసలు , కందులు, మాసూరపప్పు, తేనె , పేలాలు, ఎక్కువ కారం, చేదు గల పదార్దాలు, వగరు కలిగిన పదార్దాలు, మజ్జిగ, వేయించిన వంకాయ (నూనె తక్కువ) , అవనూనె ఆహరంలో ఉపయోగించటం , పాయసం, ఆకుకూరలు , వేడినీరు తాగుట, ఎండ యందు తిరుగుట, ఏనుగు , గుర్రపు స్వారీ చేయుట , అధిక శ్రమ చేయుట , స్త్రీ సంగమం , నలుగు పెట్టుకొనుట , శనగలు, చిరు శనగలు , త్రికటుకములు, వాము తినటం,

**పాటించకూడనివి** -

చన్నీటి స్నానం, శాలి బియ్యం, గొధుమలు, అతిగా సుఖపడటం , పాలు , మీగడ , పెరుగు , పన్నీరు , మినుములు , కడుపు నిండా భోజనం , చెమట పట్టని ప్రదేశాలలో పని, చేపలు , మాంస పదార్దాలు , ఎక్కువసేపు నిద్రించడం , సుగంధ పదార్దాలు అతిగా వాడటం , తియ్యటి పదార్దాలు అతిగా తినటం , చద్ది అన్నం , చెరుకు రసంతో చేయబడిన అన్నం.

ఈ విషయాలు తప్పక పాటించినచో శరీరం నందు కొవ్వు తగ్గి శరీరం నాజూకుగా అవుతుంది.


# పథకాల గూర్చి అవగాహన పొందాలి

**విజయవాడ, (పీఐబీ):** పథకాల గూర్చి అవ గాహన పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం కుక్కిడి, దుమ్మంగి పంచాయతీలలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047వ సంవత్సరం నాటికి అభివృద్ధి చెందిన భారత దేశం కావాలని భారత ప్రధాని నరేంద్ర మోడి లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అన్ని రంగాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై అభివృద్ధి చెందిన భారత దేశం రూపకల్పన చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలను, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగు నీరును పొందుటకు, ఆయుష్మాన్ భారత్‌బీ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీ ణ జీవనోపాధి మిషన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)బీ పిఎం ఉజ్వల యోజన బీ పిఎం విశ్వకర్మ పిఎం కిసాన్ సమాన్ బీ కిసాన్ క్రెడిట్ కార్డ్ పిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్ గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ (స్వమిత్వ) జన్ ధన్ యోజనబీ జీవన్ జ్యోతి బీమా యోజనబీ సురక్ష బీమా యోజనబీ అటల్ పెన్షన్ యోజన పిఎం ప్రణామ్ నానో ఎరువులు, సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వంటి గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట పథకాలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్సో విద్యార్థుల భర్తీబీ స్కాలర్షిప్ పథకాలు అటవీ హక్కు చట్టం క్రింద వ్యక్తిగత, కమ్యూనిటీ భూమి నిర్వహణ బీ వన్ ధన్ వికాస్ కేంద్రం: స్వయం సహాయక బృందాలను గూర్చి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం లక్ష్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉండి ఇంకా నమోదు కాకపోతే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో వెంటనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రచార రథం రోజుకు రెండు గ్రామ పంచాయతీలలో పర్యటించి అవగాహన కల్పిస్తుందని ఆయన చెప్పారు. ప్రచార వాహనంలో కళా బృందాలు పథకాలపై వివిధ కళా రూపాల ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-143ER, తేదీ. 11.11.2023
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు కొత్తవలస-కోరాపుట్, కోరాపుట్-జగదల్‌పూర్ డబ్లింగ్ ప్రాజెక్టులకు సంబంధించి 25 KV AC OHE డిజైన్, సప్లయి, ఎరక్షన్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ గోరాపూర్-దార్లిపుట్-పద్మూ & సుకూ-కోరాపుట్ సెక్షన్స్ మధ్యన (కమీశానింగ్ కొరకు ప్రీ NI & NI వర్క్‌కాలంలో OHE మోడిఫికేషన్ పనులుతో సహా మరియు ఇంకనూ శృంగవరపు కోట (SUP)-బొడ్డవర (BDVR), సిమిలిగూడ (SMLG)-అరకు (ARK) -గోరాపూర్ (GPJ) సెక్షన్ యొక్క వదిలిపెట్టిన పనులు మరియు అసోసియేటెడ్ PSI పనులు 03 నెంబర్లు 132 KV TSS పెంపుదల 01 నెంబరు SSP AUG & 02 నెంబర్లు SP కొత్తది.
సుమారు పని విలువ: ₹ 3210.64 లక్షలు, బయానా: ₹ 17,55,300/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 04.12.2023న 1200 గంటలు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది. టెండరుదారులు/బిడ్డర్లు క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్ నందు తప్పక నమోదు చేసుకుని ఉండాలి. రిజిస్టర్డ్ టెండరుదారు/బిడ్డరు మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గొనవలెను.
టెండరుదారుల సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు, చెక్ లిస్టులు, టెండరు డాక్యుమెంట్ యొక్క టెండరు ఫారం (రెండవ షీటు) చాప్టర్-2 పట్టిక-I నందలి పేరా-3.1 (అదనపు చెక్ లిస్టులు)తోసహా అన్నింటిని సమ్మతించినట్లు నిర్ధారించాలి, పట్టిక-B పరిశీలించాలి మరియు చార్టర్డ్ అకౌంటెంట్ చేత సంతకం చేయించి దాఖలు చేయాలి.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (GSU) భువనేశ్వర్
PR-89/CG/23-24

## నేడు బొందిలి అన్నదాన సమాజ్ సత్రం ఆవరణలో రాణా ప్రతాప్ సింగ్ విగ్రహా ప్రతిష్ఠ



**కోటప్ప కొండ:** కోటప్ప కొండ లో గల బొందిలి అన్నదాన సమాజ్ (సత్రం )ఆవరణలో మహారాజు మహా రాణా ప్రతాప్ సింగ్ 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్టిస్తున్నట్టు బొందిలి సామజిక వర్గం యొక్క మహా రాణా ప్రతాప్ సింగ్ బొందిలి అన్నదాన సమాజ్ (సత్రం )ఆవరణలో ప్రతిష్టిస్తున్నట్టు బొందిలి సత్రం ప్రెసిడెంట్ విజయ్ ప్రతాప్ సింగ్ జాతీయ బీసీ జన సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు %ఙ% అఖిల భారత క్షత్రియ మహాసభ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ క్షత్రి పండరి బాయి తెలిపారు.ఈ విగ్రహాన్ని మహా రాణా ప్రతాప్ సింగ్ విగ్రహాన్ని అఖిల భారత క్షత్రియ మహాసభ వారి సహకారం తో మహా రాణా ప్రతాప్ సింగ్ అబ్యాన్ అధ్యక్షుడు చంద్రవీర్ సింగ్ నామాన రాజస్థాన్ నుండి బహుకరించినట్టుగా క్షత్రి పండరి బాయి తెలియజేసారు .ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారిగా మహా రాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ప్రతిష్ట జరుగుతున్నది అని వారు తెలిపారు.విగ్రహం రేపు ఉదయం 9 గంటలకు రావిపాడు రోడ్ నరసరావుపేట అర్చి దగ్గరనుండి పెద్ద చెరువు ,చౌడేశ్వరి అమ్మ వారి దేవాలయం ,పల్నాడు బస్టాండ్ ,మల్లమ్మ సెంటర్ ,గాంధీ క్లాత్ మార్కెట్ ,ఎంఎల్ఏ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంటి మీదుగా ఓవర్ బ్రిడ్జ్ మీదనుండి కోటప్పకొండ బొందిలి సత్రం వద్దకు చేరుకుంటుంది .ఈ ఊరేగింపు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కనులార వీక్షించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పండరి బాయి కోరారు. విగ్రహం ఏర్పాటు పట్ల సెక్రెటరీ బాబీ సింగ్ ,ట్రెజరర్ %దీ% .రామ్ బాలాజీ సింగ్ ,మెంబర్స్ చిన్న హనుమాన్ సింగ్ ,వీరాంజి సింగ్ ,రాణా ప్రతాప్ సింగ్ ,సాంబ సింగ్ ,హనుమాన్ సింగ్ ,రాంసింగ్ ,కమల బాయి ,ప్రియా సింగ్ ,రీనా ,అంజలి ,సరిత తదితరులు ఆనందం వ్యక్తం చేసారు.

## ఆర్‌బీఐ మాజీ గవర్నర్ వెంకట రమణన్ కన్నుమూత



భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్, ప్రముఖ ఆర్థికవేత్త ఎస్.వెంకటరమణన్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆయన ఈ ఉదయం చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. వెంకటరమణన్ వయసు 92 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎస్.వెంకటరమణన్ 1931లో తమిళనాడులోని నాగర్ కోయిల్ లో జన్మించారు. వెంకటరమణన్ ఆర్బీఐ 18వ గవర్నర్ గా సేవలు అందించారు. ఆయన 1990 నుంచి 92 వరకు రెండేళ్ల పాటు ఈ పదవిలో ఉన్నారు. అంతకుముందు 1985 నుంచి 1989 వరకు కేంద్రంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆర్బీఐ గవర్నర్ బాధ్యతలు చేపట్టక ముందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగానూ వ్యవహరించారు.

భారత ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణన్ నిర్మాణాత్మక ఆలోచనలతో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం చెల్లింపు నిల్వల సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో తన ఆర్థిక మేధోశక్తితో ఆ సమస్యకు పరిష్కారాలు చూపారు.

## విజయనగరం జిల్లా ఎస్ కోటలో పర్యటించిన జీవీఎల్

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ఎస్.కోట అనేది విశాఖ నగరానికి ఆనుకుని ఉన్న ప్రాంతం కానీ ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. ఏ రకమైన ఉపాధి అవకాశాలు లేవు. ప్రజలకు కనీస అవసరాలు లేనటువంటి పరిస్థితుల్లో ఎస్ కోట ఉంది. ఎస్.కోట లో విపరీతమైన నీటి ఎద్దడి ఉంది.. కేంద్రం నిధులు ఇచ్చిన సరే ఎందుకు ఈ నీటి ఎద్దడిని ఎస్ కోట భరిస్తోంది.. ఇక్కడ సరైన తాగునీరు లేదు సాగునీరు సదుపాయం కూడా లేదు. రాష్ట్రంలో నీటి వనరులు అభివృద్ధి కోసం 3వేల కోట్లు అదనంగా జల జీవన మిషన్ ద్వారా కేంద్రం ఇచ్చింది. ఆ నిధులను ఈ ప్రభుత్వం వాడుకోలేకపోయింది..

తాగునీటి కోసం కేంద్రం నుంచి నిధులు ఇచ్చినా సరే వినియోగించుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. నీళ్ల అనేవి రాష్ట్ర ప్రభుత్వం యొక్క అంశం అందుకే మేము ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.. ప్రశ్నించడం మా నైతిక హక్కు.వైకాపా స్థానిక పార్లమెంట్ సభ్యులు సమస్యలకు కనీసం స్పందించడం లేదు. స్థానిక లోక్ సభ రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నాను గడిచిన ఐదేళ్లలో గాని పదేళ్లలో గాని.. ఈ శృంగవరపుకోట అభివృద్ధి కోసం ఈ పని చేశామని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నాం.

వారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏం చేసామో చెప్పే ఒక రిపోర్ట్ కార్డు ఇవ్వాలని కోరుతున్నాము.. అలా రిపోర్ట్ కార్డు ఇచ్చినప్పుడే తిరిగి మళ్ళీ ఓటు అడగడానికి మీకు నైతిక హక్కు ఉంటుందని అనుకుంటున్నాను.

# నూకాంబికా ఆలయ ప్రాకార మండపం పనులు వేగవంతం చేయాలి

## దేవాదాయ శాఖ కమిషనర్ రామ సత్యనారాయణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ శనివారం విచ్చేసి శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన కమిషనర్ కు దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులుపూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం కమిషనర్ రామ సత్యనారాయణను ఆలయ చైర్మన్ మురళీకృష్ణ ఈవో ప్రసాద్ ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సందర్భంగా కమిషనర్ ఆలయం పునర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాకార మండపం మూడంతస్తుల రాజగోపురం నిర్మాణం పూర్తి చేసే విషయంలో సత్వరమే దేవాదాయ శాఖ ఇంజనీర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే దేవాలయంకు ఇంకా అవసరమైన భూములను తీసుకునే విషయంలో పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు దాడి జైవీర్ డాక్టర్ రామ్మూర్తి, దేవాదాయ శాఖ ఇంజనీర్లు శేఖర్ కృష్ణ, దుర్గేష్ ,శివ, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ సుజాత, దేవస్థానం పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం - ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఎల్ఈడి స్క్రీన్



**విజయనగరం:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ప్రపంచకప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాట్లు చేసింది. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలోని ఎగ్జిబిషన్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి భారీ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్ రాజు శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగే ప్రపంచ కప్ ఫైనల్ పోటీల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలో ఉన్న మైదానంలో భారీ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ వీక్షణకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని ఆయన తెలిపారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ తో పాటు డీజే సౌండ్, లైటింగ్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలెక్టర్ వర్మ కోచ్ సురేందర్, రమేష్ చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సమాజ పరిస్థితులు తెలుసుకోవడానికే కులగణన



**విజయనగరం:** సమాజంలోని వివిధ వర్గాల స్థితిగతులను తెలుసుకోవడానికే ప్రభుత్వం కులగణను చేపడుతోందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. కుల గణన-2023పై వివిధ కుల సంఘాలు, సంస్థల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభిస్తూ, ఈ నెల 27 నుంచి జిల్లాలో అత్యంత పాదర్శకంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించామన్నారు. దీనిని మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అంద జేయాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారం రోజులపాటు సర్వే చేస్తారని చెప్పారు. మొత్తం మూడు విధాలైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. దీనిపై ఇప్పటికే వలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రచారాన్నిప్రారంభించామని తెలిపారు. సర్వే స్వచ్ఛందమేనని, వివరాల కోసం ఎవరినీ బలవంతం పెట్టడం గానీ, ఆధారాలను అడగడం గానీ ఉండదని స్పష్టం చేశారు. వివరాలను తెలిపిన తరువాత, ఆ కుటుంబానికి చెందిన ఎవరో ఒక వ్యక్తి వాటిని నిర్ధారిస్తూ బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని చెప్పారు. సేకరించిన వివరాలు పూర్తి గోప్యంగా, భద్రంగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. వివిధ కులాల అభ్యున్నతి గురించి ఇప్పటికే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. కులగణన ద్వారా ఆయా వర్గాల జనాభాను బట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి వీలు కలుగుతుందని, తద్వారా సామాజిక సమతుల్యతకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. అలాగే సంచార జాతులపై దృష్టిపెట్టి, వారి వివరాలను కూడా పూర్తి గా సేకరించాలన్నారు. చదువు ద్వారా అభ్యున్నతిని సాధించవచ్చని, దీనిపై కుల సంఘాలు దృష్టి పెట్టాలని కోరారు.

ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, జిల్లా బిసి సంక్షేమాధికారి సందీప్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

**చారిత్రాత్మక నిర్ణయం**

రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, రాష్ట్ర శిష్ఠకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కె.అనూషా పట్నాయక్ తదితరులు కొనియాడారు. ఇప్పటికే వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, ఈ సర్వే ద్వారా ఆయా వర్గాలకు మరింత ప్రయోజనాన్ని చేకూర్చనున్నారని చెప్పారు. వివిధ అణగారిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను చేకూర్చేందుకు ఈ సర్వే దోహదం చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కుల గణనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో పలువురు ఛైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, కుల గణనపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కుల గణనపై ఈ సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించిన వారిలో రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రైతు భాస్కరరావు, యాత కార్పొరేషన్ నుంచి పిల్లి సుజాత, సొండి కుల సంఘం నుంచి వి.రాజారావు, వివిధ దళిత సంఘాల నాయకులు బసవ సూర్యనారాయణ, బుంగ భానుమూర్తి, సోము మురళీమోహన్, బండారు దుర్గారావు, బి.శంకరరావు, పైడరాజు, గంటాన అప్పారావు, వై.ఆనందరావు, సోములు, అల్లాడ సురేష్, డాక్టర్ పాండ్రంకి వెంకటరమణ, క్రిష్టియన్స్ అసోసియేషన్ తరపున ప్రేమానందం, ఛాత శ్రీ వైష్ణవులు తరపున డి.వామనాచార్యులు, బిసి కుల సంఘాల తరపున ముద్దాడ మధు, గొర్లె సూరిబాబు, సిహెచ్.ఆదినారాయణ, రజక సంఘం నుంచి ఇ.విజయలక్ష్మి, మైనారిటి సంఘాల నాయకులు ఎంఎస్ఎస్ భాషా, షేక్ సలీం, మహ్మద్ మునీరుద్దీన్, అయ్యారకల తరుపున లంకా రామన్నపాత్రుడు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకుడు తుమ్మి అప్పలరాజుదొర, నాయీ బ్రాహ్మణుల తరపున ఆర్.రామారావు, పద్మశాలి కుల సంఘం నుంచి లలితారాణి, నాగవంశీకుల తరపున మద్దెల వాసు, వాల్మీకి, బోయ కుల సంఘం నుంచి పువ్వల వెంకటరావు, విశ్వబ్రాహ్మణుల సంఘం నుంచి కిల్లంపల్లి ఆచారి, మత్స్యకార కార్పొరేషన్ నుంచి నర్శింహులు, యాత కార్పొరేషన్ తరపున నూకరాజు తదితరులు మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ఎంవివి సత్యనారాయణ నాయకత్వంలో విజయవంతంగా సాధికార బస్సుయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు. సామాజిక సాధికార బస్సు యాత్రకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, జీవి నాయకత్వంలో 20వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ లీడర్స్ 20వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ లీడర్స్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజా గ్రౌండ్ సామాజిక సాధికార యాత్రకు కొంతమందితో సభకు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో 20వ వార్డు సీనియర్ లీడర్స్ మద్ది పోలి రెడ్డి, బి. రమాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి, ధర్మకర్త మండలి చైర్మన్. దాసరి పండరీబాయి, పి. ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతల పడ్డ రోడ్ల వద్ద టీడీపీ జనసేన నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన , తెలుగుదేశం పార్టీ సంయుక్తంగా గుంతల మయమైన అనకాపల్లి రోడ్ల పైన నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి మండలం బవులవాడ పంచాయతీ దర్జీనగర్ రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి , అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ గుంతలు దగ్గర చేపల వల వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## రబీ సాగునీటి విడుదలకు ముందే యుద్ధప్రాతిపదికన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నీటి పారుదల వ్యవస్థ మెరుగుదలకు, పంపిణీ సమస్యల నివారణకు ప్రతిపాదించిన పనులన్నిటినీ రబీ సాగునీటి విడుదలకు ముందే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ కోర్టు హాలులో రబీ-2023-24 కార్యాచరణపై జిల్లా కలెక్టర్ .. వ్యవసాయ, ఇరిగేషన్, డ్రెయిన్స్, మత్స్య, గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ప్రత్యేక సమావేశ నిర్వహించారు. సమావేశంలో ఇటీవల జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో జరిపిన చర్చల కనుగుణంగా రబీ-2023-24 సీజనలో వివిధ సాగునీటి వ్యవస్థల క్రింద చేపట్ట గలిగిన వరి, అపరాల పంటల విస్తీర్ణం పై వ్యవసాయ శాఖ జెడి ఎస్.విజయకుమార్, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు జిల్లా కలెక్టరుకు నివేదిక సమర్పించారు. ఈ రబీలో జిల్లాలోని గోదావరి కాలవల క్రింద 1,24,798 ఎకరాల పూర్తి ఆయకట్టులోను, ఏలేరు వ్యవస్థలోని 44,250 ఎకరాల విస్తీర్ణంలోను వరి సాగుకు, అలాగే ఏలేరు వ్యవస్థలో హై పాచ్ ప్రాంతాల్లోని 8,767 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగుకు వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు ఉమ్మడిగా ప్రతిపాదించాయి. ఈ మేరకు అన్ని మండలాలు, ఆర్బికేల పరిధిలో నీటి యాజమాన్య కమిటీల సమావేశాలు నిర్వహించి రబీ సాగునీటి సరఫరా ప్రణాళికను, ఆయా పంటలకు సానుకూలతపై వివరించామని జేడిఏ వివరించారు. 120 రోజుల పంటకాల వరి రకాలను నవంబరు 26 నుండి డిశంబరు 5వ తేదీ లోపు ఆకుమడులు వేసుకుంటే, డిశంబరు నాటికి నాట్లు పూర్తి చేసుకోవచ్చునని, దీర్ఘకాలిక రకాలతే మరింత మందే ఆకుమడులు చేపట్టాల్సి ఉందని రైతులకు అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. ఖరీఫ్ ఆలస్యమైన రైతులు డిశంబరు 15వ తేదీ లోపు అపరాలు చేపట్టాలని సూచించామన్నారు. రబీ పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అవసరమైన పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సమీక్షిస్తూ రబీ సాగునీటి సరఫరాకు అవరోధాలు లేకుండా నివారించేందుకు డిఎంఎఫ్ నిధులతో ప్రతిపాదించిన పనులన్నిటి నీటి పంపిణీ ప్రారంభించేలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా అన్ని కాల్వలలోని తూడు తొలగింపు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. అలాగే నీటి పారుదలకు అవరోధంగా కాలువ గట్లపై ఉన్న ఆక్రమణలను రెవెన్యూ అధికారుల సమన్వయంతో తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని త్రాగునీటి స్టోరేజ వ్యవస్థలను ముందే నింపాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. రబీ సాగునీటి విడుదల సమయంలో అక్వా చెరువులకు గోదావరి కాల్వల నుండి నీరు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని స్పష్టం చేశారు. వరి, అపరాల సాగుకు రబీలో ప్రతిపాదించిన విస్తీర్ణం, రబీకి ముందు చేపట్టవలసిన పనులకు ఆమోదం, పెండింగ్ బిల్లులు వివరాలు, లస్కర్ల నియామకం తదితర అంశాలతో సమగ్రమైన రబీ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఇరిగేషన్ ఎస్ఈకి సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ యం. శ్రీనివాస్, ఫిషరీస్ జెడి పి. సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ ధనవృద్ధి డిపాజిట్లపై అధిక వడ్డీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గోవాడ అంబెరుపురం గ్రామంలో ఉన్న గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ఖాతాదారులకు మరియు సిఎస్‌పిలకు బీమ్.గారు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు ప్రతి ఒక్క కస్టమర్ వినియోగించుకోవాలని తెలిపారు మన ఎపిజివిబిలో అన్ని బ్యాంకులు కన్నా నిర్దిష్ట కనీస బ్యాలెన్స్ తక్కువ మరియు కనీస బ్యాలెన్స్ నిర్వహించడంలో విఫలమైతే ఆ ఖాతాదారులకు పెనాల్టీ చార్జెస్ కూడా తక్కువగానే పడతాయని కస్టమర్లు అది గమనించాలి అని చెప్పారు ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు జగనన్న విద్యాదేవన మరియు వసతి దీవెన ఖాతాలను ఎపిజివిబి బ్యాంకులో వెంటనే తెరుచుకొని లబ్ధి పొందవలసిందిగా కోరారు అలాగే డిపాజిట్ల పైన వడ్డీ సాధారణ పౌరులకు 7.50% పర్సెంటు సీనియర్ సిటిజన్ కి 8.00% ఇవ్వడంలో ఏకైక ప్రభుత్వ రంగ బ్యాంకు గ్రామీణ వికాస్ బ్యాంక్ అని తెలియపరిచారు.

తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై రుణాలు ఇచ్చుటకు వ్యాపార వ్యవసాయ రంగాలపై రుణాలు ఇచ్చుటకు చిరు వ్యాపారస్తులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించి లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు అతి తక్కువ వడ్డీ కె రుణాలు మన గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇస్తుందని తెలిపారు వీటికి సంబంధించిన వివరాలకు గోవాడ ఎపిజివిబి గ్రామీణ వికాస్ బ్యాంక్ కు నేరుగా వచ్చి సంప్రదించవచ్చని తెలిపారు.

అలాగే సిఎస్‌పిలు ముఖ్యంగా ఎపివై, పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, ఆర్.. ఫిక్స్ డిపాజిట్ల ఎస్‌బి లైఫ్ పాలసీలపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యత వహించి మాతో సహకరించాలని తెలిపారు ఎపిజివిబి బ్యాంకు వారి సర్వీసులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గోవాడ బ్రాంచ్ స్టాఫ్ మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భాజపా గెలిపిస్తే ఉచితంగా అయోధ్య దర్శనం: అమిత్ షా



గద్వాల: అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు అయోధ్య రామయ్య దర్శనానికి ఉచితంగా ఏర్పాట్లు చేస్తామని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. గద్వాలలో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. భాజపాను గెలిపిస్తే రాష్ట్రానికి తొలి బీసీ సీఎంని చేసి తీరుతామన్నారు. ఈ ఎన్నికల్లో భారాస, కాంగ్రెస్ కంటే బీసీలకు అత్యధికంగా టికెట్లు ఇచ్చామని తెలిపారు.

**రూ.100 కోట్లు ఏమయ్యాయ్?**

"శక్తిపీఠం జోగులాంబ అమ్మవారి పుణ్యస్థలానికి రావడం నా అదృష్టం. జోగులాంబ ఆలయ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ.70 కోట్లు కేటాయించింది. జోగులాంబ ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైంది? రూ.100 కోట్లు ఇవ్వకపోగా మోదీ ఇచ్చిన డబ్బును కూడా ఖర్చు చేయలేదు. గుర్రంగడ్డ వంతెనను ఇప్పటికీ పూర్తి చేయలేదు. గద్వాలలో 300 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పి చేయలేదు. కృష్ణా నదిపై వంతెన నిర్మిస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదు. గద్వాలలో చేనేతల కోసం హ్యాండ్లూమ్ వీవర్స్ పార్కు నిర్మించలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామన్న హామీనీ నెరవేర్చలేదు. పాలమూరు - రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టును ఇంకా పూర్తి చేయలేదు" అని అమిత్ షా విమర్శించారు.

**అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ రికార్డు**

అబద్ధాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ రికార్డు సృష్టించారన్నారు. కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలోనే ఉందని.. భారాస, కాంగ్రెస్, మజ్లిస్‌లు 2జీ, 3జీ, 4జీ పార్టీలని వ్యాఖ్యానించారు. "తెలంగాణ యువతను కేసీఆర్ మోసం చేశారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీతో యువత జీవితాలతో ఆడుకున్నారు. భాజపాకు అధికారమిస్తే ఐదేళ్లలో యువతకు 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం. ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. భాజపాను అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి సాధ్యం. భారాసకు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నమైంది" అని అమిత్‌షా వెల్లడించారు.

## అంబరాన్నంటిన భూలోకమాంబ అమ్మవారి ఉత్సవాలు





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో పంచరాత్రుల ఉత్సవాలు నాటితో ముగిశాయి.ఐదు రోజుల పాటు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు భూలోక మాంబ అమ్మవారి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. చివరి రోజు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పాత జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. తులసీనగర్‌లోని భూలోకమాంబ అమ్మవారు, పాతవీధిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల వద్ద దీపావళి నుంచి నాగులచవితి వరకు ఈ వేడుకలు జరుపుతుండడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం నాల్గవ రోజు నుండే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంచరాత్రులలో చివరి రోజు కావడంతో వేకువజాము నుంచి అమ్మవారికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్లకి విశేష పూజలు జరిపారు.ఉత్సవాలలో భాగంగా దేవతా మూర్తుల వేషధారణలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎటువంటి అవాంతరాలు జరగకుండా పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మొత్తం 150మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ ఎస్.కె.గఫూర్ తెలిపారు.

## గొల్లగుంట స్మశాన వాటికను రక్షించండి.... సిఐటియు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో రావాడ పంచాయతీ గొల్లగుంట గ్రామం ముస్లిం మైనారిటీలకు చెందిన స్మశానవాటికను రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. వారి పూర్వీకుల కాలం నుండి ఉన్న స్మశానవాటికను కబ్జా చేయడానికి ఉన్న ఫెన్సింగ్ పోల్స్ ను రాత్రి సమయంలో విరగ్గొట్టి స్మశానవాటిక భూమిని తమ సొంత భూమిలోకి కలుపుకోవాలని ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, శనివారం ఆయన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పూర్వీకులు నుండి స్మశాన వాటికకు ఉపయోగిస్తున్న స్థలాన్ని కబ్జా చేయాలని దౌర్జన్యం పూర్వకంగా పెన్సింగ్ పోల్స్ ని విరగొట్టారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకొని మైనార్టీలకు రక్షణ కల్పించాలని కోరారు. గొల్లగుంట ముస్లిం స్మశానవాటికను రెవిన్యూ అధికారులు పక్కనే ఉన్న గెడ్డ వాగులో చూపించే ప్రయత్నం చేస్తున్నారని వాస్తవంగా ఎవరైనా మరణిస్తే ముస్లిం సంప్రదాయం ప్రకారం ఖననం చేసి సమాధులు నిర్మించుకుంటారని అలాంటిది నీరు ప్రవహించే గెడ్డ వాగుల్లో ఎలా ఖననం చేసి సమాధులు నిర్మిస్తారని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు భూ యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వెంటనే అలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, స్మశానవాటికను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. స్మశానవాటికకు ఇప్పటికే గొల్లగుంట నుండి ప్రభుత్వ నిధులతో గ్రావెల్ రోడ్ నిర్మించారని అయితే కిందిస్థాయి అధికారులు ఉన్నత స్థాయి అధికారులకు భూ యజమానికి అనుకూలంగా స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి సహకరిస్తున్నారని అలాంటి అధికారులపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేసి వారిని విధుల నుండి తొలగించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. మైనార్టీల స్మశానవాటికను రక్షణ కల్పించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ ఆలీ, గ్రామ పెద్దలు అబ్దుల్ జలీల్, షేక్ యాసీన్, మదీనా, జాకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీ, అజారుద్దీన్, షేక్ బాషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశాలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం.. 11 జిల్లాల్లో కొనసాగుతున్న బంద్



దేశంలో ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్ ఇప్పటిది కాదు. నెహ్రూ కాలం నాటి నుంచి పరంపరగా వస్తూనే ఉంది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది తెలంగాణ ఉద్యమం. అయితే తాజాగా పశ్చిమ ఒడిశాలో కోశాల్ పేరుతో ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ కొందరు నిరసనలు తెలియజేయడం చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ ప్రస్తుతం దీని తీవ్రత ఊపందుకందనే చెప్పాలి. దీని కోసం ప్రత్యేకంగా కోశల్ రాజ్య మిలిత కార్జ్యానుష్టన్ కమిటీ ఏర్పడి 11 జిల్లాల్లో బంద్‌కు పిలుపనిచ్చింది. ఈరోజు ఉదయం బోలంగిర్‌లో బంద్ ప్రభావం చాలా స్పష్టంగా కనిపించింది. ఆందోళనకారులు ఉదయం ఆరు గంటల నుంచే పెద్ద ఎత్తున నినాదాల చేస్తూ రోడ్లపైకి వచ్చారు. బంద్ కారణంగా వ్యాపార సంస్థలు, షాపులు స్వచ్ఛందంగా మూసి వేయగా.. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బంద్ వేళ పోస్టాఫీస్ తెరచి ఉంచడంతో నిరసనకారులు ప్రదాన గేట్‌కి తాళం వేశారు. చాలా ప్రాంతాల్లో బస్సులను రోడ్లపై నిలిపి వేయడంతో రోడ్ల పై వాహనాలు నిలిచిపోయాయి. రాంపూర్, డుంగురిపల్లి ప్రాంతాల్లో కోశాల్ ప్రత్యేక హోదా కల్పించాలంటూ డిమాండ్ చేశారు. ప్రత్యేక బ్యానర్లు పట్టుకొని పెద్దగా నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చారు.

ఇక భవానీపట్నం, కేసింగ ప్రాంతాల్లో ప్రైవేట్ బస్సులు కూడా నిలిచి పోయాయి. సంబల్‌పూర్‌లోని రైరాఖోల్ జాతీయ రహదారిని ఆందోళనకారులు చుట్టుముట్టారు. రోడ్డుపై వస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. మరి కొందరు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. 11జిల్లాల్లో వైద్య సేవలు మినహా అన్ని సేవలు మూతపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దఫా తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తుండటంతో అభివృద్ధిలో వెనకుబడిపోయిందని తమ ఆవేదనను వ్యక్త పరిచారు స్థానికులు. అందుకే కోశల్ కి ప్రత్యేక హోదా కల్పించాలని మహాబంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక క్యాటగిరీ స్టేటస్ ఇవ్వకపోతే ప్రత్యేక రాష్ట్రాన్నైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి పెద్ద ఎత్తున ప్రజలు మద్దతు ఇస్తున్నారని కోశల్ రాజ్య మిలిత కార్జ్యానుష్టన్ కమిటీ చైర్మన్ ప్రమోద్ మిశ్రా అన్నారు. తమ ప్రాంతాన్ని వెంటనే అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని లేని ఎడల బంద్ మరింత తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ గవర్నర్‌కు మెమోరాండం సమర్పించారు.

# 21వ తారీఖున శ్రీ భగవాన్ సత్య సాయి రక్తదాన శిబిరం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 98 పుట్టినరోజు వేడుకలలో భాగంగా 21వ తేదీ మంగళవారం రోజున చోడవరం భగవాన్ శ్రీ సత్య సాయి మందిరం వద్ద రక్తదాన శిబిరం విశాఖపట్నం ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వారి మెడికల్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడును భగవాన్ శ్రీ సత్య సాయి సమితి కన్వీనర్ బొడ్డు సుధాకర్ మౌళి తెలిపారు .రక్తదానం ఇవ్వదలచిన వారు చోడవరం సత్యసాయి మందిరం .పాత లక్ష్మి టాకీస్ దగ్గర చోడవరం లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

# గ్రాంటు మంజూరు పై పాలాభిషేకం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల గోవాడ షుగర్స్ సభ్య రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం గోవాడ ఫ్యాక్టరీ గేటు వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ నిధులు మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరాంధ్ర ఇన్చార్జి వైవి సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)



**సంపూర్ణ కార్తీక మహాపురాణము**
**ఆరవరోజు పారాయణము**
**ఏకాదశాధ్యాయము**

**వశిష్ఠ ఉవాచ:** ఓ మహారాజా! కార్తీకమాసములో శ్రీహరిని ఎవరైతే అవిసెపూలతో పూజిస్తారో వాళ్లకి చాంద్రాయణ ఫలము కలుగుతుంది. గరికతోనూ, కుశలతోనూ పూజించే వాళ్లు పాపవిముక్తులై వైకుంఠమును పొందుతారు. చిత్రవర్ణ వస్త్రాన్ని శ్రీహరికి సమర్పించిన వాళ్లు మోక్షమును పొందుతారు. కార్తీక స్నానాచరణమును చేసి విష్ణుసన్నిధిని దీపమాలికను వుంచే వాళ్లూ, వైకుంఠ పురాణ పాఠకులూ, శ్రోతలూ కూడా విగతపాపులై పరమపదాన్ని చేరుతారు. ఇందుకు ఉదాహరణగా మాత్రాననే సర్వపాపాలనూ సమయింపచేసేదీ ఆయురారోగ్య దాయినీ - అయిన ఒక కథను వినిపిస్తాను విను.

**మందరోపాఖ్యానము**

కళింగ దేశీయుడైన మంధరుడనే ఒకానొక బ్రాహ్మణుడు స్నానసంధ్యా వందనాలన్నిటినీ విసర్జించి, పరులకు కూలిపని చేస్తూ వుండేవాడు. అతనికి పతివ్రత, సర్వసాముద్రికాది శుభలక్షణ సంపన్నా, సద్గుణ సముచ్చయము చేత 'సుశీల' అని పిలువబడే భార్య వుండేది. భర్త ఎంత దుర్మార్గుడైనా కూడా, అతని యందు రాగమే తప్ప ద్వేషము లేనిదై, పాతివ్రత్య నిష్ఠాపరురాలయి వుండేది. కొన్నాళ్ల తరువాత, కూలితో జీవించడం కష్టమని భావించిన మంధరుడు వనగతుడై, ఖడ్గపాణియై, దారులు కాసి బాటసారులను కొట్టి వారి నుండి ధనమును అపహరిస్తూ కాలం గడపసాగాడు. ఆ దొంగసొత్తును ఇరుగు పొరుగు దేశాలకు తీసికొనిపోయి, అమ్మి, ఆ సొమ్ముతో కుటుంబ పోషణ చేసేవాడు. ఒకసారి దొంగతనానికై దారికాసి వున్న మంధరుడు బాటసారియైన ఒకానొక బ్రాహ్మణునిని పట్టుకొని అక్కడి మర్రిచెట్టుకు కట్టివేసి, ఆ బాపని ద్రవ్యాన్నంతనూ అపహరించేశాడు. ఇంతలో అటుగా వచ్చిన పరమ క్రూరుడైన ఒక కిరాతకుడు దోచుకొనిన మంధరుడినీ, దోచుకోబడి బంధితుడై వున్న బ్రాహ్మణునినీ ఇద్దరినీ కూడా చంపివేసి, ఆ ద్రవ్యాన్ని తాను హరించుకు పోబోయాడు. కాని, అదే సమయానికి అక్కడి కిరాత, మంధర, బ్రాహ్మణుల నుండి వచ్చే నరవాసనను పసిగట్టిన గుహలోని వ్యాఘ్రం ఖడ్గంతోనూ ఒకరినొకరు ప్రహరించుకున్నారు. ఆ జగడంలో పులీ, కిరాతకుడూ కూడా ఏకకాలంలో మరణించారు. ఆ విధముగా మరణించిన విప్ర, మంధర, వ్యాఘ్ర, కిరాతకుల జీవులు నలుగురూ యమలోకమును చేరి, కాలసూత్రమనే నరకాన్ని పొందారు. యమకింకరులు ఆ నలుగురినీ - పురుగులూ, అమేధ్యమూతో నిండి వున్న తప్త రక్తకూపంలో పడవేశారు.

ఇక భూలోకములో, భర్త మరణవార్త తెలియని మంధరుని భార్యయైన సుశీల మాత్రము నిత్యం భర్తృ ధ్యానాన్నే చేస్తూ ధర్మవర్తనతో, హరిభక్తితో, సజ్జన సాంగత్యముతో జీవించసాగింది. ఒకనాడు నిరంతర హరినామ సంకీర్తనా తత్పరుడు, సర్వులయందునా భగవంతుని దర్శించువాడూ, నిత్యానంద నర్తనుడూ అయిన ఒకానొక యతీశ్వరుడు - ఈ సుశీల ఇంటికి వచ్చాడు. ఆమె శ్రద్ధాభక్తులతో అతనికి భిక్ష వేసి 'అయ్యా! నా భర్త కార్యార్థియై వెళ్లి వున్నాడు. ఇంట లేడు. నేను ఏకాకినై ఆయన ధ్యానములోనే కాలమును గడుపుతున్నాను' అని విన్నవించుకుంది. అందులకా యతి 'అమ్మాయీ! ఆవేదనపడకు. ఇది కార్తీక పూర్ణిమా మహాపర్వదినము. ఈ రోజు సాయంకాలము నీ ఇంట పురాణ పఠనాశ్రవణాదులు ఏర్పాటు చేయి. అందుకు గాను ఒక దీపము చాలా అవసరము. దీపానికి తగినంత నూనె నా దగ్గర వుంది. నీవు వత్తిని - ప్రమిదను సమర్పించినట్లయితే దీపమును వెలిగించవచ్చును' అని సలహా ఇచ్చాడు.

ఆ యతిశ్రేష్ఠుని మాటలనంగీకరించి సుశీల తక్షణమే గోమయముతో ఇల్లంతా చక్కగా అలికి పంచరంగుల ముగ్గులను పెట్టినది. ప్రత్తిని పరిశుభ్రపరిచి, రెండు వత్తులను చేసి, యతీశ్వరుని వద్ద నూనెతో వాటిని వెలిగించి శ్రీహరికి సమర్పించినది. యతి, ఆ దీప సహితముగా - విష్ణువును పూజించి, మనశ్శుద్ధి కోసం పురాణ పఠనమును ఆరంభించాడు. సుశీల పరిసరాల ఇండ్లకు వెళ్లి, వారందరినీ పురాణ శ్రవణానికి ఆహ్వానించినది. అందరి నడుమా తాను కూడా ఏకాగ్రచిత్తయై ఆ పురాణాన్ని వింది. అనంతరము ఆమెకు శుభాశీస్సులు అందించి యతీశ్వరుడు వెళ్లిపోయాడు. నిరంతర హరిసేవనము వలన క్రమక్రమముగా ఆమె జ్ఞానియై, తదుపరిని కాలధర్మమును చెందినది.

తత్క్షణమే శంఖ చక్రాంకితులు, చతుర్భుజులు, పద్మాక్షులు, పీతాంబరధరులు అయిన విష్ణుదూతలు - నందనవన, సుందర మందారాది సుమాలతోనూ, రత్నమౌక్తిక ప్రవాళాదులతోనూ నిర్మించిన మాలికాంబరాభరణాలంకృతమై వున్న దివ్య విమానాన్ని తెచ్చి సుశీలను అందు అధిరోహింప చేసి వైకుంఠానికి తీసుకుపోసాగారు. అందులో వెళుతున్న సుశీల మార్గమధ్యములోని నరకములో మరి ముగ్గురు జీవులతో కలిసి బాధలు పడుతూనన తన భర్తను గుర్తించి, విమానాన్ని ఆపించి తత్కారణమేమిటో తెలుపవలసిందిగా విష్ణు పారిషదులను కోరింది. అందుకు వారు 'అమ్మా! నీ భర్తయైన ఆ మందరుడువిప్రకుల సంజాతుడైనప్పటికీ కూడా వేదాచారా లను విసర్జించి కూలియై, మరి కొన్నాళ్ళు దొంగయై, దుర్మార్గ ప్రవర్తన వలన ఇలా నరకాన్ని అనుభవిస్తున్నాడు. అతనితో బాటే వున్న మరొక బ్రాహ్మణుడు మిత్రద్రోహి. మిత్రుడొకనిని చంపి అతని ధనముతో పరదేశాలకు పారిపోబోతూ నీ భర్త చేత బంధితుడయ్యాడు. అతగాడి పాపాలకుగాను అతడు నరకము పొందాడు. మూడవవాడు కిరాతకుడు. బంధితుడైన ఆ బ్రాహ్మణునినీ, నీ భర్తను కూడా చంపివేసిన పాపానికిగాను ఇతడు నరకమును చేరవలసి వచ్చినది. ఇక నాలుగవ జీవి ఒక పులి. ఆ పులి అతః పూర్వజన్మలో ద్రావిడ బ్రాహ్మణుడై వుండి ద్వాదశినాడు భక్ష్యాభక్ష్య విచక్షణా రహితుడై ఆచరించిన తైలాదిక భోజనాదుల వలన నరకమును పొంది పులిగా పుట్టి ఈ కిరాతకుని తోడి జగడములో అతనితో బాటే నరకాన్ని చేరాడు. ఈ నలుగురి నరకయాతనలకూ కారణాలివే తల్లీ!' అని చెప్పారు.

ఆ మీదట సుశీల విష్ణుదూతలను చూసి ఏ పుణ్యము చేసినట్లయితే వాళ్లకా నరకము తప్పుతుందో చెప్పుడని కోరగా, వైష్ణవులు కార్తీకమాసములో నీచేత ఆచరించబడిన పురాణ శ్రవణ ఫలితానని ధారబోయడము వలన నీ భర్త పురాణ శ్రవణార్థమై నువ్వు ఇంటింటికీ వెళ్లి ప్రజలను పిలిచిన పుణ్యమును ధారబోయడము వలన మిత్ర ద్రోహియైన ఆ బ్రాహ్మణుడు ఆ పురాణ శ్రవణార్థమై నువ్వు సమర్పించిన రెండు వత్తుల పుణ్యమును చెరిసగముగా ధారపోయడము వలన కిరాత వ్యాఘ్రాలూ నరకము నుంచి ముక్తిని పొందుతారు అని పలికారు. అలా వాళ్లు చెప్పినదే తడవుగా సుశీల ఆయా విధాలుగా తన పుణ్యాలను వారికి ధారబోయడముతో ఆ నలుగురూ నరకము నుండి విముక్తులై దివ్య విమానారూఢులై సుశీలను వివిధ రూపాలుగా ప్రశంసిస్తూ మహాజ్ఞానులు పొందే ముక్తి పదానికై తీసుకుపోబడ్డారు. కాబట్టి ఓ జనక మహారాజా! కార్తీకమాసములో చేసే పురాణ శ్రవణము వలన హరిలోకమును తప్పనిసరిగా పొందుతారని తెలుసుకో.

**ఏకాదశోధ్యాయ స్సమాప్తః (పదకొండవ అధ్యాయము)**

**ద్వాదశాధ్యాయము (వశిష్ఠ ప్రవచనం)**

పునః వశిష్ఠుడు జనకునికిలా చెప్పసాగాడు: 'ఓ రాజా! కార్తీకమాసములో వచ్చే సోమవార మహాత్మ్యమును విని వున్నావు. ఆ కార్తీక సోమవారము ఎంత ఫలాన్నిస్తుందో అంతకంటే కార్తీక శని త్రయోదశి - వందరెట్లు, కార్తీకపూర్ణిమ వెయ్యిరెట్లు, శుక్ల పాడ్యమి- లక్షరెట్లు, శుక్ల ఏకాదశి - కోటిరెట్లు, ద్వాదశి లెక్కలేనంత అనంతమైన ఫలాలనూ అదనముగా ప్రసాదిస్తాయి. మోహము, చేతనైనాసరే శుక్ల ఏకాదశినాడు ఉపవసించి, మరునాడు (ద్వాదశి) బ్రాహ్మణయుక్తులై పారాయణ చేసే వాళ్లు సాయుజ్య మోక్షాన్ని పొందుతారు. ఈ కార్తీక శుద్ధ ద్వాదశినాడు అన్నదానమును చేసిన వారికి సమస్త సంపదలూ అభివృద్ధి చెందుతాయి. రాజా! సూర్యగ్రహణ సమయములో గంగా తీరములో కోటి మంది బ్రాహ్మణులకు అన్నసమారాధన చేయడము వలన ఎంత పుణ్యము కలుగుతుందో అంత పుణ్యమూ కూడా కేవలం కార్తీక ద్వాదశినాడు ఒక్క బ్రాహ్మణునికి అన్నమును పెట్టడము వలన కలుగుతుంది. వేయి గ్రహణపర్వాలు, పదివేల వ్యతీపాత యోగాలూ, లక్ష అమావాస్యాపర్వాలు ఏకమైనా కూడా- ఒక్క కార్తీక ద్వాదశిలో పదహారవవంతు కూడా చేయవని తెలుసుకో. మనకు ఉన్న తిథులలో పుణ్యప్రదాలైన తిథులెన్నయినా వుండవచ్చును గాక, కాని వాటన్నింటికంటే కూడా సాక్షాద్విష్ణు ప్రీతికరమైన ఈ కార్తీక ద్వాదశి అత్యంత ఫలప్రదమని మర్చిపోకు.

**ద్వాదశీ దానములు**

ఏకాదశినాడు రాత్రి ఝాముండగా కార్తీక శుద్ధ ద్వాదశినాడు క్షీర సముద్రము నుండి శ్రీహరి నిద్రలేస్తాడు. అందువలన దీనికి హరిబోధినీ ద్వాదశి అనే పేరు వచ్చింది. అటు వంటి ఈ హరిబోధినినాడు ఎవరైతే కనీసం ఒక్క బ్రాహ్మణునికైనా అన్నదానమును చేస్తారో. వాళ్లు ఇహములో భోగాను సేవనాన్నీ, పరములో భోగిశయనామ సేవనాన్నీ పొందుతారు. కార్తీక ద్వాదశినాడు పెరుగు-అన్నదానం చేయడం సర్వోత్కృష్టమైన దానముగా చెప్పబడుతూ వుంది. ఎవరైతే ఈ ద్వాదశినాడు పాలిచ్చే ఆవును, వెండి డెక్కలూ, బంగారు కొమ్ములతో అలంకరించి పూజించి దూడతో సహా గోదానము చేస్తారో వాళ్లు ఆ ఆవు శరీరంపై ఎన్ని రోమాలైతే వుంటాయో, అన్నివేల సంవత్సరాలు స్వర్గములో నివసిస్తారు. ఈ రోజు వస్త్రదానము చేసిన వాళ్ల సంచితార్థాలన్నీ నశసిపోయి వైకుంఠాన్ని చెందుతారనడంలో ఎటు వంటి సందేహము లేదు. ఓ మహారాజా! ఎవరైతే కార్తీక శుద్ధ ద్వాదశినాడు సాలగ్రామాన్నీ, బంగారపు తులసీ వృక్షాన్నీ దక్షిణా సమేతముగా దానము చేస్తారో వాళ్లు చతుస్సాగర పర్యంతమైన సమస్త భూమండలాన్నీ దానము చేసినంత పుణ్యాన్ని పొందుతూన్నారు. ఇందుకు నిదర్శనముగా ఒక గాథను చెబుతాను విను.

**ధర్మవీరోపాఖ్యానము**

పూర్వము గోదావరీ తీరములో దురాచారవంతుడూ, పరమ పిసినిగొట్టూ అయిన ఒక వైశ్యుడు వుండేవాడు. ఈ లుబ్ధుడు దానధర్మాలు చేయకపోవడమే కాక, తాను కూడా తినకుండా ధనమును పోగు చేసేవాడు. ధనధాన్యాలనే కాదు. కనీసము ఎవరికీ మాట సాయమైనా చేసే వాడు కాదు. నిత్యమూ పరులను నిందిస్తూ పరద్రవ్యాసక్తుడై మసలే ఈ పిసినిగొట్టు ధనమును వడ్డీలకు తిప్పుతూ అంతకంతకూ ద్రవ్యాన్ని పెంచుకోసాగాడు.

ఒకానొకసారి ఈ లుబ్ధుడొక బ్రాహ్మణునికి ఇచ్చిన అప్పును రాబట్టుకోవడం కోసం అతని గ్రామానికి వెళ్లి తానిచ్చిన బాకీని వడ్డీతో సహా ఆ క్షణమే చెల్లించవలసిందిగా పట్టుబట్టాడు. అందుకు, బ్రాహ్మణుడు 'ఋణదాతా! నేను నీ బాకీ ఎగవేసేవాడిని కాను ఎందుకంటావేమో -

**శ్లో ॥ యో జీవతి ఋణీనిత్యం నియమం కల్పమశ్నుతే ।**
**పశ్చాత్తస్యసుతో భూత్వా తత్సర్వం ప్రతిదాస్యతి ॥**

'ఎవడయితే ఋణం తీర్చకుండానే పోతాడో, వాడు మరుసటి జన్మలో ఋణదాతకు సంతురూపముగా జన్మించి ఆ ఋణాన్ని చెల్లుబెట్టుకోవలసి వస్తుంది. అందు చేత ఏదో విధముగా సంపాదించి ఈ మాసాంతానికల్లా నీ ఋణము చెల్లుబెడతాను. అంతవరకూ ఓర్పు వహించి వుండు' అని చెప్పాడు.

ఆ బ్రాహ్మణ వచనాలను పరాభవ వాక్కులుగా భావించిన లుబ్ధుడు కనిసి, 'నీ కబుర్లు నా దగ్గర కాదు. నీ బాకీ వసూలు కోసం నెల్లాళ్లాగే సమయం నాకు లేదు. మర్యాదగా ఇప్పుడే ఇయ్యి లేదా ఈ కత్తితో నిన్ను నరికేస్తాను' అననాడు. యథార్థంగా ఆ సమయంలో ధనము లేదనీ, అప్పటికప్పుడు తానా అప్పు తీర్చలేననీ చెప్పాడు విప్రుడు. మరింత మండిపడిన ఆ పిసినారి - బ్రాహ్మణుడిని జుట్టు పట్టుకుని లాగి, వేలకు పడదోసి, కాలితో తన్ని, అప్పటికీ కోపం తీరక కత్తితో ఒక వేటు పెట్టాడు. సింహము యొక్క పంజా విసురుకు లేడిపిల్ల చనిపోయినట్లుగా, క్రోధోన్మత్తుడైన ఆ కోమటి కొట్టిన కత్తిదెబ్బకు బ్రాహ్మణుడు ప్రాణాలు కోల్పోయాడు. అంతటితో కోమటి-హత్యానేరానికి గాను రాజు తనను దండిస్తాడనే భయంతో త్వరితముగా ఇంటికి పారిపోయి గుట్టుగా బ్రతకసాగాడు. బ్రతికినంత కాలం గుట్టుగా ఉండగలమే గాని గుట్టుగా ఉన్నంత మాత్రం చేత ఎల్లకాలం బ్రతకలేం గదా! అదే విధముగా ఆ కోమటి కూడా ఆయువు దీరి మృతి చెందాడు. యమకింకరులు వచ్చి, ఆ జీవుని నరకానికి తీసుకుపోయారు. జనకభూపతీ! 'రురువు'లనే మృగాల చేతా, వాటి శృంగాల చేతా పీడింప చేసే ఒకానొక యాతననే 'రౌరవం' అంటారు. ఈ కోమటిని ఆ రౌరవమనే నరక విభాగములో వేసి శిక్షించవలసిందిగా ఆజ్ఞాపించాడు యమ ధర్మరాజు. కింకరులు ఆ ఆజ్ఞను అమలు చేయసాగారు.

ఇక ఈ భూలోకములో ఆ లుబ్ధ వైశ్యుని కుమారుడైన 'ధర్మవీరు'డనే వాడు మహాదాతా, పరోపకారియై - పిత్రార్జితమైన ఆగణిత ధనరాశులతో ప్రజా శ్రేయస్సుకై చెరువులు, నూతులు త్రవ్వించి తోటలు వేయించి- వంతెనలు కట్టించి- పేదలకు వివాహోపనయనాదులు చేయిస్తూ - యజ్ఞయాగాది క్రతువులనూ క్షుత్పీడితులకు తరతమ భేద రహితముగా అన్నదానాలను చేస్తూ - ధర్మాత్ముడుగా పేరు పొందాడు. ఒకానొక నాడీ ధర్మవీరుడు విష్ణుపూజ చేసే సమయానికి త్రిలోక సంచారియైన నారద మహర్షి యమ లోకము నుండి బయలుదేరి హరినామ స్మరణను చేసుకుంటూ ఈ ధర్మవీరుని తాపుకు వచ్చాడు. ముంగిలికి వచ్చిన మునిరాజు నారదుని చూచి ధర్మవీరుడు భక్తిప్రపత్తులతో ప్రణమిల్లాడు. అర్ఘ్యపాద్యాది వివిధోపచారాలతోనూ నారదుని పూజించి 'నారదా! దేవర్షులైన మీరిలా మా భూవర్షానికి అందునా నా గృహానికి విచ్చేయడం వలన నా జన్మధన్యమైంది. హే దివ్య ప్రభూ! నేను నీ దాసుడిని. నన్నేమి చేయమంటావో అజ్ఞాపించు. నువ్వేమి చెబితే అది చేస్తాను' అని వినయపూర్వకముగా వేడుకున్నాడు. అందుకు సంతసించిన నారదముని చిరునవ్వు ముఖము కలవాడై 'ధర్మవీరా! నా కోసము నువ్వేమీ చేయనక్కరలేదు. నీ శ్రేయస్సుకై చెబుతున్న నా ఈ మాటల్ని శ్రద్ధగా విను. కార్తీక ద్వాదశి శ్రీ మహావిష్ణువునకు అత్యంత ప్రియమైన రోజు. ఆ రోజున చేసిన స్నానదాన జప తపః ప్రభృతి కార్యాలన్నీ కూడా విశేషమైన ఫలాన్నిస్తాయి. ధర్మవీరా! సూర్యుడు తులారాశిలో వుండగా కార్తీక ద్వాదశీ ప్రాతఃస్నాతులై సాలగ్రామ దానమును చేసే వారు దరిద్రులు గానీ, ధనికులు గానీ, యతులు గానీ, వానప్రస్థులు గానీ, బ్రాహ్మణులు గానీ, క్షత్రియులు గానీ, వైశ్యులుగానీ, శూద్రులు - స్త్రీలేగానీ- వాళ్లెవళ్లయినా సరే జన్మ జన్మాంతర కృత పాపాలను దహింప చేసుకున్న వాళ్లే అవుతారు. మరో ముఖ్య విషయమును చెబుతాను విను. నీ తండ్రి మరణించి, యమలోకములో పడరాని పాట్లు పడుతున్నాడు. అతనికి నరకబాధా విముక్తిని సంకల్పించి - నువ్వు కార్తీక ద్వాదశినాడు సాలగ్రామ దానమును చెయ్యి.

నారదడు చెప్పినదంతా విని నవ్వేశాడు ధర్మవీరుడు. పైపెచ్చు 'నారద మునీంద్రా! నా తండ్రి పేరున - గో, భూ, తిల, సువర్ణాది దానాలు ఎన్నో చేశాను. వాటివల్ల వెలువరించబడని నరకయాతన కేవలం సాలగ్రామమనే పేరు కలిగిన రాతిని దానము చేస్తే సాధ్యమవుతుందా? అయినా ఆ సాలగ్రామమనే రాయి ఎందుకు ఉపయోగపడుతుంది? తినడానికా పనికిరాదు, అలంకారానికా నవరత్నాలలోనిది కాదు. ఏ రకంగానూ ఎవరికీ కూడా పనికిరాని దానిని నీనెందుకు దానము చేయాలి. రాతి దాతకు కీర్తి వుండదు. ఆ దానమును పట్టిన వానికి సుఖమూ వుండదు. కాబట్టి ఆ సాలగ్రామ దానమును నేను చెయ్యనుగాక చెయ్యను." అన్నాడు.

నారదుడెంత అనునయముగా చెప్పినా కూడా, ధర్మవీరుడు తన మూర్ఖత్వాన్ని వదలనూ లేదు. సాలగ్రామ దానానికి అంగీకరించనూ లేదు. అంతటితో నారదుడు అంతర్హితుడైపోయాడు. మరి కొంత కాలానికి ధర్మవీరుడు మరణించాడు. గౌరవనీయులూ, సర్వహితాత్ములు అయిన పెద్దల మాటలను పాటించని పాపానికీ సాలగ్రామ దానము చేయకపోవడము వలనా నరకగతుడై, అనంతరము మూడు మారులు పులిగాను, మూడుసార్లు కోతిగాను, అయిదుసార్లు ఆబోతుగాను, పది పర్యాయాలు స్త్రీగాను జన్మించి వైధవ్య పీడను పొందడం జరిగింది. పునః పదకొండవ జన్మలో కూడా ఒకానొక యాచకుని పుత్రికగా జన్మించవలసి వచ్చింది. పురాకర్మ వలన పెండ్లి కుమారుడు అనతికాలంలోనే మరణించడంతో ఒక్కగానొక్క కూతురికి కలిగిన వైధవ్యానికి చింతించి ఆ యాచక బ్రాహ్మణుడు జ్ఞాన దృష్టి చేత తన కూతురి పురాకర్మను గత పాపఫలాన్ని తెలుసుకున్నవాడై ఆ విషయాలన్నీ ఆమెకు సవిస్తరంగా చెప్పి - కార్తీక సోమవారం నాడు వేదోక్త విధిగా, జన్మజన్మార్జిత పాపనాశకమైన సాలగ్రామ దానాన్ని చేయించాడు. ఆ పుణ్యఫలావాప్తి వలన- మరణించిన పెండ్లికొడుకు పునర్జీవితుడయ్యాడు. ఆ దంపతులు ఇహ జీవితాన్ని ధర్మకామ సౌఖ్యాలతో గడిపి కాలాంతర స్వర్గమును చేరి, పుణ్యఫలానుభ వాప్తులయ్యారు. తదుపరి ధర్మవీరుడు ఇరవై మూడవ జన్మగా ఒక బ్రాహ్మణుని ఇంట శిశువుగా పుట్టి, పూర్వజన్మలో చేసిన మహత్త్వ పూర్వక సాలగ్రామ దాన పుణ్య విశేషము వలన జ్ఞానియై ప్రతివర్ష ప్రయుక్త కార్తీక సోమవారము పర్వదినాలలో సాలగ్రామ దానాన్ని ఆచరిస్తూ ఆ పుణ్యఫలముగా మోక్షప్రాప్తుడయ్యాడు. ఇతగాడి సాలగ్రామ దాన మహాపుణ్యము వలన 'రౌరవ' గతుడైన ఇతని తండ్రి కూడా నరకము నుండి విముక్తుడయ్యాడు.

కాబట్టి జనక మహారాజా! కార్తీక మాసములో సాలగ్రామ దానము చేత విష్ణువు సంప్రీతుడై విశేష పుణ్యాన్ని కల్పిస్తాడని ధ్రువపరుచుకో. ఎంతటి పాపానికైనా సరే కార్తీక మాసంలో సాలగ్రామ దానమును చేయడమే సర్వోత్తమమైన ప్రాయశ్చిత్తము. ఇంతకు మించిన ప్రాయశ్చిత్తము మరొకటి లేదు అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహత్మ్యే ఏకాదశ, ద్వాదశాధ్యాయా (పదకొండు-పన్నెండు అధ్యాయములు)**

**ఆరవరోజు పారాయణము సమాప్తము**

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



సెల్: 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జనసంఘ్ బాధ్యతను తన భుజాలపై వేసుకుని పార్టీని ముందుకు నడిపించారు. జనసంఘ్ పార్టీని పూర్తి ప్రజాస్వామ్యయుతంగా తీర్చిదిద్దారు. జనసంఘ్ పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యంతో వెల్లివిరిసింది.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 25 సెప్టెంబర్ 1916లో మథురలో జన్మించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఉన్నత విద్య బి.ఎ. ఉపాధ్యాయ శిక్షణను పూర్తిచేసి ఆర్.ఎస్.ఎస్.లో చేరి వివాహం చేసుకోకుండా ప్రచారక్‌గా ఉండిపోయారు.

దీనదయాళ్‌జీ 1940లో మాసపత్రిక 'రాష్ట్ర ధర్మ' ప్రచురణను ప్రారంభించారు. వారపత్రిక 'పాంచజన్య', వార్తాపత్రిక 'స్వదేశ దినపత్రిక'ను ప్రారంభించి సంపాదకత్వం వహించారు. 1952 సం.లో మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 3 స్థానాలతో ప్రారంభమై 1967 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 35 సీట్లు సాధించి, పార్లమెంట్‌లో 3వ అతి పెద్ద పార్టీగా అవతరించింది.

జనసంఘ్ పార్టీ ప్రారంభసభ్యులుగా ప్రధానకార్యదర్శిగా, ఉపాధ్యక్షుడుగా పార్టీకి జీవితాన్ని అంకితం చేశారు. 1967 సం.లో పార్టీ అఖిల భారత అధ్యక్షులు అయినారు. నిరాడంబరుడైన దీనదయాళ్‌జీ దీక్షతో జనసంఘ్ పార్టీని 1967 నాటికి దేశవ్యాప్తం చేశారు. అటువంటి మహాతపస్విని గుర్తుతెలియని రాజకీయ ప్రత్యర్థులు 1968 ఫిబ్రవరి 11వ తేదీన హత్యచేసి ఉత్తర ప్రదేశ్‌లోని మొఘల్ సరాయి రైల్వే స్టేషన్ దగ్గర రైలు పట్టాలపై పడేశారు.

**ప్రజాస్వామ్యం అంటే!**

ప్రజలకు ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించినంత మాత్రాన ప్రజాస్వామ్యం కాదు.

ప్రజలను పరిపాలించడానికి ఏర్పడిన రాజకీయపార్టీలలో కూడా అంతర్గతంగా ఎన్నికలు నిర్వహించుకొని అధ్యక్షునితో సహా అందరు కార్యవర్గ సభ్యులను నియమిత కాలంలో మార్చడానికి ఎన్నికల ద్వారా క్రమం తప్పకుండా ఎన్నుకొని, అలాగే గరిష్ట కాలపరిధిని విధించుకొని పార్టీలో అందరు నాయకులకు అవకాశం కల్పించినప్పుడే అది ప్రజాస్వామ్యం అవుతుంది.

అంతేకానీ! ఒకే వ్యక్తి ఎన్ని సంవత్సరాలైనా, ఎన్నిసార్లయినా అధ్యక్షుడుగా ఎన్నిక కాబడుతుంటే అది ప్రజాస్వామ్య పార్టీనా?

అలాగే ఒకే సమావేశంలో ఒక వ్యక్తిని జీవితకాల అధ్యక్షునిగా ఎన్నుకుంటే అది ప్రజాస్వామ్యమా?

ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే వారసత్వంగా అధ్యక్షపీఠం అధిరోహించడం ప్రజాస్వామ్యమా?

ప్రతీపౌరుడూ ఆలోచించాలి. ప్రజాస్వామ్యం అంటే ఏమిటో? ప్రజాస్వామ్యం ఏ పార్టీలో ఉందో?

1951వ సం.లో ఏర్పడిన భారతీయ జనసంఘ్ పార్టీ ఆ పేరుతో 1977 వరకు కొనసాగింది. అంటే జనసంఘ్ పేరుతో 26 సం.లు ఉంటే ఆ పార్టీ జాతీయ అధ్యక్షులుగా 14 మంది ఎన్నికకాబడ్డారు. అందరూ తమ జీవితాలను దేశం కోసం త్యాగం చేసినవారే. దీని బట్టి అర్థమవుతుంది పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎంత ఉందో.

మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన పార్టీగా కాంగ్రెస్‌కు ప్రజల్లో సానుభూతి ఎక్కువగా ఉండేది. దీనికారణంగా జవహర్‌లాల్ నెహ్రూ 1964వ సం.లో మరణించే వరకు దేశ ప్రధానిగా కొనసాగారు.

నెహ్రూ మరణానంతరం ఇందిరా గాంధీ పార్టీ అధినాయకురాలుగా ప్రధానిగా వ్యవహరించి నిరంకుశ పాలనతో 1975వ సం.లో దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జన్సీ) విధించి, ప్రతిపక్షనాయకులు అందరినీ జైళ్ళలో పెట్టి దేశంలో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను, పత్రికా స్వేచ్ఛను కాలరాసారు.

దేశంలో ఎమర్జన్సీ పరిస్థితులను ఎదుర్కోడానికి 1977వ సం.లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ గారి సారథ్యంలో విపక్షపార్టీలైన భారతీయ లోక్‌దళ్, సోషలిస్టు పార్టీ, కాంగ్రెస్ (ఓ) మొదలైన ముఖ్యపార్టీలతో భారతీయ జనసంఘ్ కలిసి 'జనతా పార్టీ'గా ఏర్పడ్డాయి.

1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'జనతా పార్టీ' ఘన విజయం సాధించి, దేశంలో మొట్టమొదటి కాంగ్రేసేతర ప్రభుత్వం మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఏర్పడింది. ఆ తర్వాత 2 సంవత్సరాలకే జనతా పార్టీలో కలహాలు కారణంగా జనతా ప్రభుత్వం కూలిపోయింది.

దీనితో జనతా పార్టీగా ఏర్పడిన పార్టీలు ఏ పార్టీకి ఆ పార్టీ విడిపోయాయి. భారతీయ లోక్‌దళ్ పార్టీకి చెందినవారు 'లోక్‌దళ్ పార్టీ'గా ఏర్పడ్డారు.

పూర్వపు భారతీయ జనసంఘ్ నేతలు అటల్ బిహారీ వాజ్‌పాయి, లాల్ కృష్ణ అద్వానీ నేతృత్వంలో "భారతీయ జనతా పార్టీ (భాజపా) (దీజీూ) ని 1980 ఏప్రియల్ 6న స్థాపించారు.

భారతీయ జనతాపార్టీకి తొలి అధ్యక్షుడుగా అటల్ బిహారీ వాజపాయి ఎన్నికయ్యారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పై సానుభూతి కారణంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. దీని కారణంగా బి.జె.పి. 2 లోక్‌సభ స్థానాలకే పరిమితమైంది.

రెండు స్థానాలతో 1984లో ప్రారంభించిన జైత్రయాత్ర లాల్‌కృష్ణ అద్వానీ రథయాత్రతో 1989 లోక్‌సభ ఎన్నికల్లో 88 సీట్లు గెలుచుకుని కేంద్రంలో జనతాదళ్ ప్రభుత్వానికి బయటనుండి మద్దతిచ్చింది. 1991లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో దీజీూ తన స్థానాలను 120 కి పెంచుకొని పార్లమెంట్‌లో ప్రధానప్రతిపక్షమైంది.

1996లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించి, మొదటిసారి అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రధానిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ! ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సంఖ్యాబలం లేకపోవడం వల్ల 13 రోజులకే ప్రభుత్వం పతనమైంది.

1998 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి భారతీయ జనతాపార్టీ అత్యధిక స్థానాలు 182 సాధించింది. కానీ పూర్తి మెజార్టీ లేని కారణంగా కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో జాతీయ ప్రజాతంత్ర కూటమి (చీణూ) ని ఏర్పరచి, అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రధాన మంత్రిగా రెండవసారి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. **(మిగతా రేపటి సంచికలో)**

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,చిత్ర లేఖన పోటీలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పెదబోదుగల్లం హైస్కూల్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉత్సాహంగా అయిదవ రోజుకు చేరుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శనివారం చిన్నారులకు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్..వి.ఎస్.ఆచార్యులు తదితర ఉపాధ్యాయులు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. చరవాణి (మొబైల్) వాడుటవలన కలిగే ఉపయోగాలు, నష్టాలు గురించి విద్యార్థులుకు పోటీలు నిర్వహించారు.

భళారే చిత్రం ఈ సందర్భంగా ఊహాజనితంగా చిన్నారులు వేసిన చిత్రాలు పలువురు నాకర్షించాయి. జూనియర్ ల విభాగంలో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేవిధంగా సృజనాత్మకంగా వేసిన చిత్రాలు అందరినీ ఆకర్షించాయి. సీనియర్ ల విభాగంలో ప్రపంచశాంతి అంశంపై చిన్నారులు ఊహాజనితమైన చిత్రాలను గీసి ప్రదర్శించారు. విజేతలను ఎంపిక చేశారు. ఈనెల20 న మధ్యాహ్నం ముగింపు సమావేశంలో వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందజేయనున్నారు. చిన్నారులలో అంతర్గతంగా దాగివున్న శక్తులను బయటకు వెలికి తీయడానికి ఈ పోటీలను వారోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎస్.ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి, కొండా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జీవో సవరణ చేయాలని కోరుతూ... ఎమ్మెల్యేకు వినతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు సంబంధించిన జీవీలో సవరణలు చేయాలని రాష్ట్ర ,జిల్లా ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ప్రతినిధుల పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాల మేరకు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు కు శనివారం పరవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో జర్నలిస్టులు పేర్కొన్న అంశాలను జిల్లా ఇన్చార్జ్ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కార్యవర్గ ప్రతినిధి సిహెచ్ లోకేష్, పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బివిఎస్ రవికుమార్, కోమటి శివాజీ, విశ్వనాథం,

ఎం అప్పలరాజు బాబు (బాబు), జగదీష్, పి నాగరాజు, ఇతర సంఘాల ప్రతినిధులు ఎండి రాజు. సునీల్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సోదర సంక్షేమ సమితి అధ్యక్షునిగా పీవీ జగన్మోహన్ మోహన్ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సోదర సంక్షేమ సమితి అధ్యక్షునిగా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెతకంశెట్టి వెంకట జగన్ మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మహిళా కళాశాల ఆవరణలో సోదర సంక్షేమ సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షుడు కొణతాల రఘునాథ్ అధ్యక్షతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా కాండ్రేగుల సీతారాం బాబ్జి (దాసు), ఉపాధ్యక్షులుగా ఆళ్ల మాధవ ,కాండ్రేగుల పోతురాజు, సంయుక్తకార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా బీశెట్టి చంద్ర శేఖర్రావు, సమన్వయకర్తగా కొణతాల రాజేంద్ర, కన్వీనర్లుగా బుద్ధ కిషోర్, భీమరశెట్టి శివయ్య, సంస్థ నిర్వహించే జన్మదిన కార్యక్రమాల నిర్వహణ చైర్మన్ గా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కేఎం నాయుడు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సంస్థ వ్యవస్థాపకుడు కొణతాల పూర్ణచంద్రరావు పూలదండలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు తమ ప్రసంగంలో సంస్థ అభివృద్ధికి పూర్ణచంద్రరావు చేసిన కృషి అమోఘం అని కొనియాడారు. ప్రస్తుతం 200 మంది సభ్యుల సంస్థ గా కొనసాగడానికి పూర్ణ చేసిన కృషి కి నిదర్శనం అన అన్నారు. ఆయనకు కర్రి శివుడు, బుద్ధ భగవాన్, మల్ల జగన్ ఎంతో సహకరించారని వారిని అభినందించారు. కార్యక్రమంలో శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ-విశాఖ మధ్య రెండు కొత్త రైల్వే లైన్లు: డీఆర్ఎం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ మధ్య రైల్వేలో రద్దీగా ఉండే విజయవాడ-విశాఖ మధ్య ప్రస్తుతం ఉన్న రెండు లైన్లకు అదనంగా మరో రెండు లైన్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు విజయవాడ డీఆర్ఎం నరేంద్ర పాటిల్ వెల్లడించారు. మరో ఆరు నెలల్లో డీపీఆర్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే డివిజన్ పరిధిలో ప్రస్తుతం విజయవాడ, గుణదల సహా పలు స్టేషన్ల అభివృద్ధి వేగవంతంగా సాగుతోందన్నారు. రైళ్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా.. ట్రాక్ మార్చేందుకు ముస్తాబాద్ వద్ద రైల్ ఓవర్ రైల్(ఆర్ఓఆర్) నిర్మాణం కూడా సాగుతోందని వెల్లడించారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో భద్రత కోసం రెండు బ్యాగేజీ స్కానర్లు మంజూరయ్యాయని, వాటిని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీపావళి సందర్భంగా పేలుడు పదార్థాలను రైళ్లలో తీసుకెళ్లకుండా ముమ్మరంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు నరేంద్ర పాటిల్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రధాన స్టేషన్లలో ఆర్‌పీఎఫ్ బృందాలు, టికెట్ చెకింగ్ స్క్వాడ్‌లు కలిసి తనిఖీలు విస్తృతంగా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక డాగ్‌స్క్వాడ్‌ను కూడా నియమించి సెర్చ్ ఆపరేషన్లను నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా పార్శిల్ కార్యాలయాల వద్ద అన్ని వాహనాలు, సరకును తనిఖీ చేశామన్నారు. దీపావళి సందర్భంగా 26 ప్యాంటీ కార్, 193 ఎస్ఎల్ఆర్ కోచ్‌లలో తనిఖీలు నిర్వహించామని నరేంద్ర పాటిల్ తెలిపారు. మండే పదార్థాలైన గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్, కిరోసిన్, స్టవ్‌లు, అగ్గిపెట్టెలు, సిగరెట్ లైటర్లు, బాణసంచా వంటివి రైళ్లలో తీసుకెళ్లేందుకు ప్రయత్నించొద్దని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. పేలుడు, మండే పదార్థాలను తరలించేవాళ్లపై రైల్వే చట్టం 1989 కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం ఎం.శ్రీకాంత్, సీనియర్ డీసీఎం వి.రాంబాబు, సీనియర్ డీఎస్‌సీ వల్లేశ్వర్ బి.తోకల, సీనియర్ డీఈఈ టి.సురేష్, డివిజన్ పీఆర్‌వో నుస్రత్ ఎం. మండ్రూప్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో 6.5 కోట్ల నగదు పట్టివేత



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతోంది. పోలీసులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని అప్పా జంక్షన్ వద్ద ఏకంగా రూ. 6.5 కోట్ల డబ్బు పట్టుబడింది. ఆరు కార్లలో ఈ నగదును తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన నాయకుడిది అని అనుమానిస్తున్నారు. నగదుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు.

# అర్హులైన కౌలు రైతులందరికీ పంటరుణాలివ్వాలి



**విజయనగరం:** జిల్లాలో కౌలురైతు గుర్తింపు కార్డు(సి.సి.ఆర్.సి.)లు కలిగి వున్నకౌలు రైతులందరికీ వచ్చే రబీ సీజనులో పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో రుణాలు ఇవ్వలేకపోయినందున రబీలోనైనా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 12,734 మంది కౌలు రైతులకు సి.సి.ఆర్.సి. కార్డులను జారీచేయగా వీరిలో 1,115 మందికి రూ.3.62 కోట్లు మాత్రమే జిల్లాలోని అన్ని బ్యాంకులు కలసి ఖరీఫ్ సీజనులో రుణాలు ఇచ్చాయని, మిగిలిన వారికి రబీ పంటలకు గాను రుణాలు ఇవ్వాల్సిందేనని స్పష్టంచేశారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో ఈ కమిటీకి ఛైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం అనంతరం బ్యాంకుల వార్షిక రుణప్రణాళిక అమలులో సాధించిన ప్రగతిని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సంయుక్త సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

జిల్లా వ్యవసాయ ప్రధానమైన ప్రాంతమైనందున జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అధికంగా అవకాశాలు వున్నాయని, ఆహార ఉత్పత్తుల శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకోసం అమలు చేస్తున్న కేంద్ర పథకం పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ద్వారా జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు యూనిట్లను ఏర్పాటు చేయడంలో ఉద్యాన శాఖ, డి.ఆర్.డి.ఏ., బ్యాంకులు కలసి పనిచేయాలన్నారు. ఈ పథకంలో 270 యూనిట్లను ఏర్పాటు చేయాల్సి వుండగా ఇప్పటివరకు 49 మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, డిసెంబరులోగా జిల్లాలోని ప్రతి మండలం నుంచి కనీసం పది యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

జగనన్న తోడు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించే ప్రక్రియను పదిహేను రోజుల్లోగా పూర్తిచేయాలని కోరారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో వున్న సమస్య పరిష్కారంపై రిజిస్ట్రేషన్లు, మెప్మా, బ్యాంకుల అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

**విద్యాదీవెన, వసతి దీవెన కోసం 24లోగా సంయుక్త ఖాతాలు తెరవాలి**

రాష్ట్ర ప్రభుత్వం బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని జమ చేసేందుకు విద్యార్థులు, వారి తల్లులకు కలసి ఉమ్మడి ఖాతాలు తెరవాలని ఆదేశాలు జారీచేసినందున ఈ ఖాతాలు తెరవడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గతంలో విద్యార్థుల తల్లుల పేరుతోనే ఖాతాలు వుండేవని, అయితే ఇప్పుడు విద్యార్థితోపాటు, వారి తల్లితో కలసి జాయింట్ ఖాతాలు తెరవాల్సి వుందన్నారు. ప్రస్తుతం వారి తల్లుల పేరుతో వున్న ఖాతాలకు ఆయా విద్యార్థి పేరను కూడా జత చేయాలన్నారు. ఈనెల 24వ తేదీ లోగా బ్యాంకు ఖాతాలు తెరిచే కార్యక్రమం పూర్తిచేయాలని సూచించారు.

**వికసిత్ భారత్ సంకల్పయాత్రలో బ్యాంకులు పాల్గొనాలి**

నవంబరు మూడో వారంలో జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభమవుతుందని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఆయా పథకాల కింద అర్హులైన వారు ప్రయోజనం పొందేలా చేయడమే యీ కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జరిగే గ్రామాల్లో బ్యాంకు అధికారులు కూడా పాల్గొని బ్యాంకుల ద్వారా అమలు జరుగుతున్న జన్‌ధన్ ఖాతాలు, ముద్ర, స్టాండప్ ఇండియా, పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, అటల్ ఫించన్ యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. జనవరి 26వ తేదీ వరకు జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర జరుగుతుందని ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు చెప్పారు. ఈ యాత్రలో భాగంగా మల్టీ మీడియా ప్రచార రథం తిరిగే గ్రామాల్లో మొబైల్ ఏ.టి.ఎం. ద్వారా ఆయా గ్రామాల్లో సేవలు అందించే ఏర్పాట్లు చేశామని నబార్డు డి.డి.ఎం. నాగార్జున చెప్పారు. ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకులో సంయుక్త ఖాతాలు తెరిస్తే డబ్బులు జమకావాని పేర్కొంటూ కొన్ని సోషల్ మీడియాలో వస్తున్న సందేశాలు నమ్మవద్దని బ్యాంకు అధికారులు తెలిపారు.

**వార్షిక రుణ ప్రణాళికలో 70శాతం లక్ష్యాల సాధన**

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపొందించిన రుణ ప్రణాళికలో రెండో త్రైమాసికం ముగిసే(సెప్టెంబరు మాసంతం) నాటికి 70.05శాతం లక్ష్యాలను సాధించడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు చెప్పారు. రూ.9,064 కోట్లకు గాను రూ.6,349 కోట్లు ఇప్పటివరకు వివిధ రంగాలకు బ్యాంకులు రుణాలను అందించాయన్నారు. ఇందులో పంటరుణాల లక్ష్యం 60శాతం సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

విజయనగర ఉత్సవాలను విజయవంతం చేసినందుకుగాను బ్యాంకు అధికారుల తరపున ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్‌కు పూలమొక్క అందించి అభినందించారు. ఉత్సవాల నిర్వహణలో బ్యాంకులు కూడా తమవంతు సహకారం అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ. రెహమాన్, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మాధవి, ఏపిజివిబి ప్రాంతీయ మేనేజర్ రామకృష్ణరాజు, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెప్మా పి.డి. సుధాకర్, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, పశుసంవర్థక శాఖ జె.డి. విశ్వేశ్వరరావు, సాంఘికసంక్షేమ అధికారి రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఏపిఎంఐపి పి.డి. లక్ష్మీనారాయణ, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పాపారావు, మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి, ఉద్యానశాఖ డి.డి. జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అందరం కలిసి బాల్య వివాహం లను నిర్మూలుద్దాం బాలలకు అందుబాటులో న్యాయం అనే కార్యక్రమం ను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమక్షంలో ఏమార్వో అంబేద్కర్ పాలనధికారి సీతరామరాజు మండల పరిషత్ అధ్యక్షులు వై రత్నం వైస్ ఎంపీపీ లు వీసం నారాయణ రావు, వెలగ ఈశ్వరరావు ముఖ్య అతిథిగా వైసీపీ కో ఆర్డినేటర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతా బాల్య వివాహాలు చాలా తగ్గియాని వీరి కోసం న్యాయ వ్యవస్థ పటిష్టం గా ఉండాలని బాలికల విద్య కు ప్రోత్సహించిన యెడల వారిలో దాగి వున్నా సృజనత్మాకత వ్యక్తి గత అభివృద్ధి ఎలక్షన్ లలో 50%రిజర్వేషన్స్ కు సద్వినియోగం చేసుకొని ప్రగతి బాటలు వేయాలంటే బాల్యం ప్రముఖ పాత్ర పోసిస్తూ బాల్య వివాహాలు అరికట్టాలి అన్నారు మిగతా వ్యక్తులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్నీ రంగాలలో ప్రోత్సాహించి బాల్య వివాహ రహిత భారత ను నిర్మించాలని అన్నారు ఎంపీటీసీ లు ఇతర ప్రతి పక్ష పార్టీ నాయకులు తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంను సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సమక్షంలో నిర్వహించడం జరిగింది.

# ఆడుదాం ఆంధ్రపై వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో ఒక్కో సచివాలయం నుంచి 10మంది వాలంటీర్లకు శనివారం నాడు పట్టణంలో కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్ ఈ ఓ 2 అరుణ్ కుమార్ అధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల పిడిలు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, షటిల్ ఆటలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ప్రత్యేకాధికారి చాముండేశ్వరి నాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో డిశెంబరు 15 నుండి 20వరకు, మండల స్థాయిలో డిశెంబరు 21 నుండి జనవరి 4 వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5 నుండి 10వరకు,జిల్లా స్థాయిలో జనవరి 11 నుంచి 21 వరకు,రాష్ట్ర స్థాయిలో జనవరి22 నుంచి 26 వరకు జరుగుతాయని,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కాకుండా 15 నుంచి 25ఏండ్ల యువతీ, యువకులకు పాల్గొనడానికి అర్హులని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ రకాల ఆటల పోటీల్లో యువతీయువకులకు తర్ఫీదు ఇచ్చి వారిలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.ఆటల ద్వారా యువకులలో మానసిక,శారీరిక ధృఢత్వం ఉంటుందన్నారు.క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు, నియోజకవర్గ కన్వీనర్ వెంకట్రావు, మండల కన్వీనర్ ప్రభుత్వ పాఠశాల పి.డి. వరహాలమ్మ,పిడిలు, షబ్బీర్, అప్పలరాజు, సూర్య ప్రకాశ్, మూర్తి,ఇందిర, సూర్యప్రభ, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వర్సిటీలో స్వచ్ఛక్యాంపస్ నిర్వహణ

## భాగస్వాములైన విద్యార్థులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శనివారం స్వచ్ఛక్యాంపస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఒక గంట సమయం ప్రతీ విభాగంలో ఆచార్యులు, విద్యార్థులు, ఉద్యోగులు భాగస్వాములవుతూ వ్యర్థాలను ఏరివేసారు. ప్రతీ విభాగాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే విధంగా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్తాయిలో చేపట్టారు. జియో ఇంజనీరింగ్ విభాగం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ డీన్ ఆచార్య జి.వీర్రాజు, జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు. వర్సిటీలో ప్రతీ విభాగంలో స్వచ్ఛందంగా విద్యార్థులు పాల్గొని స్వచ్ఛక్యాంపస్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం స్ఫూర్తితో ఏయూలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# రేషన్ వాహనాల పై ప్రధాన మంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోదీ చిత్ర పఠం పెట్టాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ సరఫరా వాహనాల పై ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోదీ చిత్ర పఠం పెట్టాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు డిమాండ్ చేశారు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిట్ట వంశీ కృష్ణ గారి పిలుపు మేరకు శనివారం పాడేరు తహసీల్దార్ కు పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు,అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కోవిడ్ సమయం నుంచి ఉచిత బియ్యం ఇస్తుందని తెలిపారు, నాటి నుంచీ నేటి వరకు నిరాటంకంగా ఈ ఉచిత బియ్యం పథకం కొనసాగుతుందన్నారు. అలాగే రాష్ట్రం లో బియ్యం పంపిణీ చేస్తున్నా 9260 రేషన్ పంపిణీ వాహనాల కొనుగోలు లో సైతం కేంద్రం 60 శాతం నిధులు ఇచ్చిందని, ఇంత సహాయం కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటికీ తమ స్టిక్కర్ లు అంటించుకుందని ఏద్దేవా చేశారు,ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇవ్వటం ప్రారంభించిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే రూపాయి బియ్యం ఇవ్వటం మానేసిందని, నాడు వైస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన రూపాయి బియ్యం పథకానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని పేర్కొన్నారు, ఈ ఏడాది డిసెంబర్ 2 వ తేది లోపు రేషన్ వాహనాలపై మోదీ చిత్రం ఏర్పాటు చెయ్యక పోతే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ మతి దగ్గుబాటి పురందేశ్వరి గారి అదేశాల మేరకు డిసెంబర్ 3 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బీజేవైఎం నాయకులు ఆ వాహనాల మీద మోదీ గారి చిత్ర పటాలని అంటించెందుకు సిద్ధం గా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామ కృష్ణ, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, కొండ కించంగి అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారే ప్రజలతో మమేకమవుతున్న ధర్మశ్రీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గత కొన్నాళ్ల నుంచి తెల్లవారుజామునే నడక పర్యటనలు చేస్తూ రోజుకి 8 కిలోమీటర్లు నటక సాగించి మార్గమధ్యంలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని ప్రజలతో ముచ్చటించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. దానిలో భాగంగా శనివారం ఉదయం చోడవరం మండలం నరసయ్య పేట గ్రామంలో పర్యటించారు. అనంతరం అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలతో మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం త్వరలో కాగలదన్నారు.

# జిల్లాలో ముమ్మరంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు విశేష ఆధరణ లభిస్తోంది. వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చి వారిని పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు.జిల్లాలోని పాడేరు, అరకు, రంపచోడవరం మండలాల్లో ముమ్మరంగా వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అధికారులు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పాడేరు మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఒ కె సాయి నవీన్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇంద్రపల్లె, బొడిమేలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర క్రింద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖకు చెందిన ప్రతినిధులు స్థానికులకు వివిధ వ్యాదులమీద అవగాహన కల్పించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి జమాల్ పాషా ముఖ్యఅతిధిగా పాల్గొని వివిధ వ్యాధులపై ప్రజలను అప్రమత్తత చేశారు. వైద్యారోగ్య శాఖ చెపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఆశా వర్కర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే మొలికల్లు గ్రామంలో రైతులకు డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించి, వాటి వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిటిసిఓ డాక్టర్ టి.విశ్వేశ్వరరావు, ఎస్ ఒ డాక్టర్ కైలాస్ , కేంద్ర ఆరోగ్య శాఖ ప్రతినిధులు డాక్టర్ అనీల్ పాల్గొన్నారు.

అరకువేలీ మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఒ సిహెచ్ వేంకటేశ్ అధ్వర్యంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నేపథ్యంలో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మండలంలో కొత్తబల్లుగూడలో సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతి సిబ్బంది , స్థానిక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ప్ర త్వ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.రాధిక, పిహెచ్ సి వైద్యాధికారి కిరణ్మని, ఎపిఎం అప్పయమ్మ, పంచాయతి సెక్రటరీ బి.విజయకుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంపచోడవరం మండలంలో నోడల్ అధికారి, ఎంపిడిఒ బి హరికృష్ణ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జరగాం పల్లె,ఫోక్సు పేట, బీరంపల్లి, వూట్ల గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య విషయాలపై, రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి హరికృష్ణ, ఈవో పిఆర్ డి జాన్ మిల్టన్, ఐటిడిఎ పిఐఓ డాక్టర్ మధన్, కెవికె ప్రైంటిస్టు డాక్టర్ లలిత, వైద్యాధికారులు డాక్టర్ కవిన్, సుజాతా, నాబార్డు ఎడిఎం నాయుడు, గ్రామ సర్పంచులు, సచివాలయ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతానికి కృషి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతానికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి చర్చించారు. ఈ సమావేశానికి యానాం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, యానాం ఎస్పీ ఆర్. రఘు నాయక్‌లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిలా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.రమణారెడ్డి వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కింద జిల్లాలో చేపట్టవలసిన కార్యకలాపాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైనప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలను ప్రోత్సహించేందుకు వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను దేశ ప్రధాని ఈ నెల 15న ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం, ఆర్డబ్ల్యూఎస్, వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పౌరసరఫరాలు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, బ్యాంకు, సమగ్ర శిక్ష, పరిశ్రమలు వంటి ఇతర శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఐసీఈ వ్యాన్ ద్వారా జిల్లాలో వివిధ గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక, సమాచార కార్యకలాపాల ప్రదర్శనకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేసే విధంగా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, డీపీవో కే.భారతి సౌజన్య, జిల్లా వైద్య అధికారి డా.జే.నరసింహ నాయక్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ.నాగమణి, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, పరిశ్రమలు శాఖ జీఎం టీ.మురళీ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు సమాజానికి తెలియాలి



**విజయనగరం:** బాలల హక్కుల గురించి బాలలకు, సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బాలలు తమ బాల్యాన్ని అనుభవిస్తూనే నచ్చిన రంగం లో ఎదిగాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో శనివారం ఎ.పి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, మరియు ఐ.సి.డి.ఎస్, బెజ్జిపురం యూత్ క్లబ్ , కైలాష్ సత్యర్ధి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లల చదువు తల్లి దండ్రులకు ఆటంకం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉన్నత విద్య వరకు డి.బి.టి పథకం ద్వారా నగదు చెల్లించే అనేక పథకాలను అమలుచేస్తోందని తెలిపారు. అంగన్వాడీ నుండి హై స్కూల్ వరకు పాఠశాలలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం లో పిల్లలకు చదువు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నందున కనీసం 18 ఏళ్ళు నిండే వరకు బాలికలను ప్రతి తల్లి దండ్రులు చదివించాలని, పెళ్లి చేయరాదని కోరారు.

బాల్య వివాహాలను జరిపే తల్లి దండ్రుల పైన, వివాహానికి ఏర్పాట్లు చేసేవారి పైన, పురోహితులు ఆఖరికి బాల్య వివాహాలకు హాజరయ్యే అతిథుల పైన కూడా కేసు బుక్ చేయాలని , బాల్య వివాహాల పట్ల కఠిన వైఖరి ప్రదర్శించాలని తెలిపారు. సమాజ పరంగా, శాఖా పరంగా కూడా పూర్తిగా బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాల వలన ఎర్లీ ప్రేగ్నన్సి లతో కాన్పు లోనే బిడ్డలు, తల్లులు మరణిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, ఈ విషయాలను ప్రతి తల్లి దండ్రి తెలుసుకునేలా మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగించాలన్నారు. బాలలకు స్వేచ్చగా చదువుకొని, వారికీ నచ్చే రంగం లో ఎదగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

ఎ.పి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ బాలల హక్కుల ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. టీనేజేర్లు చెడు స్నేహాలు చేయ వద్దని, సెల్ ఫోన్లకు , సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని , అనుకున్న లక్ష్యాలను చేరే వరకు కళ్ళ ముందు లక్ష్యమే కనపడాలని హితవు పలికారు. బాల్య వివాహాల నిరోధం పై కీలక బాధ్యత మహిళా పోలీస్ లకు ఉందని, నిరంతరం వీరు పర్యవేక్షణ గావించాలని అన్నారు. యుక్త వయసు ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

మహిళా హక్కుల కమిటీ చైర్పర్సన్ హిమ బిందు మాట్లాడుతూ ఆడ పిల్లల పై అనవసర ఆంక్షలు ఉండకూడదని, ఇవి వారి మానసిక ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయని అన్నారు. అమ్మాయిల్ని, అబ్బాయిల్ని సమానంగా చూడాలని , తలి దండ్రులు ఉండి కూడా అనాధలుగా పిల్లల్ని చేయకూడదని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అనేక చర్యలు చేపట్టడం వలన తగ్గుముఖం పడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమం లో బెజ్జిపురం యూత్ క్లబ్, ఐ.సి.డి.ఎస్ ల ద్వారా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులను , మెమెంటో లను అందజేశారు. జాతీయ స్థాయి లో స్కేటింగ్ లో మొదటి బహుమతి సాధించిన బొల్లెంకుల లోహిత్ రెడ్డి, తైక్వాండో లో ఆసియ బుక్ అఫ్ రికార్డ్స్ సాధించిన ఇషిత , నేషనల్ సూపర్ కిడ్ గా అవార్డు పొందిన్ ముచ్చి రేయప్ప నితీష్, శ్రేష్ఠ బాలిక గా అవార్డు పొందిన దివ్యాంగురాలు శ్రేయ మిశ్ర , యునిసెఫ్ అంబాసిడర్ , సఖి గ్రూప్ కార్యకర్త పెదమజ్జి సౌభాగ్య, యు.ఎన్.ఓ లో ఎ.పి ఎడ్యుకేషన్ పై ప్రసంగించిన అల్లం రిశిత రెడ్డి, నేషనల్ కామన్ వెల్త్ లో గోల్డ్ మెడల్ సాధించిన బెల్లాన హారిక లను ఘనంగా సత్కరించి, మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, సి.డి.పి.ఓ లు, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రసాద రావు,పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణకు వాహనాలను ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా నగరంలో ఘన వ్యర్థాలు మరియు పారిశుధ్య నిర్వహణకు పలు వాహనాలు కొనుగోలు చేసి ఉపయోగించుటకు ప్రారంభించుట జరిగినదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 13వ వార్డు పరిధిలోని ఆరిలోవ ఎంఎస్ఎఫ్-2లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ.310.87 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన బాక్ హెూ లోడర్లు, మినీ ఎక్స్ కేవేటర్లు, మొబైల్ టాయిలెట్స్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల మేరకు క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ ధ్యేయంగా విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగాను, చెత్త రహిత నగరంగాను తీర్చిదిద్ది, దేశంలోనే స్వచ్ఛతలో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానం నిలిపేందుకు జివిఎంసి అవసరమగు చర్యలు చేపడుతుందన్నారు. 25 లక్షల జనాభా కలిగిన విశాఖ నగరంలో ప్రతిరోజు పారిశుధ్య, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ద్వారా చెత్త సేకరణ, చెత్తను తరలించుట తదితర పనులు నిత్యం జివిఎంసి చేపడుతుందన్నారు. అందులో భాగంగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ, కమీషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు ప్రకారం 15వ ఆర్థిక సంఘం నిధులతో 20 కోట్ల రూపాయల వ్యయంతో వాహనాలు, పరికరాలు, బిన్నులు కొనుగోలు చేయుట కొరకు పరిపాలన ఆమోదం పొందగా, ప్రస్తుతం జివిఎంసి కి అవసరమగు 4 బాక్స్ హెూ లోడర్లను సుమారు రూ.110 లక్షల వ్యయంతో, 9 మినీ ఎక్స్ కేవేటర్లను రూ.168.30 లక్షల వ్యయంతో, 4 మొబైల్ టాయిలెట్స్ ను రూ.32.57 లక్షల వ్యయంతో కొనుగోలు చేసి నేడు ప్రారంభించడమయిందని ఆమె అన్నారు. విధులకు అనుగుణంగా వీటిని పలు జోన్లకు సర్దుబాటు చేయడం జరిగినదని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు, ఆక్షన్ కన్స్ట్రక్షన్ ఎక్యుప్మెంట్, డిల్లీబీ సానీ హెవీ ఇండస్ట్రీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, పూణేబీ భుటాని ఇంటర్నేషనల్, గుంటూరు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్నివీధి యుపీహెచ్సీని సందర్శించిన దాడి రత్నాకర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని కోట్నివీధి వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ శనివారం ఉదయం సందర్శించారు. హెల్త్ సెంటర్లో రోగులకు అందుతున్న సౌకరాలపై అడిగి తెలుసుకున్నారు. ఇక్కడగల అన్ని డిపార్టుమెంట్‌లను సందర్శించారు. అయితే హెల్త్ సెంటర్లో ప్రస్తుతం డాక్టర్ లేక రోగులకు అందాల్సిన వైద్యం పూర్తిస్థాయిలో అందడంలేదని, స్టాఫ్ నర్సులు ఇద్దరు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒకరు మాత్రమే ఇక్కడ పనిచేస్తున్నారని పలువురు రత్నాకర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లి డాక్టర్ ను నియమించేందుకు కృషి చేస్తామని రత్నాకర్ తెలిపారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో గల పారిశుథ్యంపై రత్నాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి భవనం చుట్టూ రాళ్లతో కూడిన మట్టి, పిచ్చి మొక్కలు, తాగి పడేసిన మందు బాటిళ్లు ఉండడాన్ని గమనించి సంబంధిత సిబ్బందిని పిలిపించి తక్షణమే దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో లైట్లు, భద్రత కోసం గేట్లు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ ఏఈ లను రత్నాకర్ ఫోన్‌లో కోరారు. అనంతరం జీవీఎంసీ 83, 84 వార్డుల పరిధిలోగల 9, 10 సచివాలయాలను సందర్శించారు. సచివాలయాల పక్కనే ఉన్న ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులను సంబంధిత సిబ్బందికి వివరించారు. అలాగే సచివాలయ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం వార్డుల పరిధిలోని ప్రజలు వివిధ పనులపై సచివాలయాలకు విచ్చేస్తారని అటువంటి సచివాలయాలను సక్రమంగా నిర్వహించేందుకు సిబ్బంది పనిచేయవాలని కోరారు. అనంతరం పక్కనే గల మహిళల సులాబ్ కాంప్లెక్సు ను పరిశీలించి ఇక్కడ సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. సీఎం జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు వైద్యం అందించేందుకు వైఎస్సార్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారని, అలాగే దేశంలో ఎక్కడాలేని విధంగా సచివాలయాలను ఏర్పాటు చేశారని అటువంటి వాటి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సిబ్బంది విధిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని రత్నాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోరుకొండ రాఘవ, గాడి మధురీనాయుడు, కోటిపల్లి జేజిబాబు, కోట్ని శ్రీనివాసరావు, కటారి దేముడు, కోడూరు త్రినాథ్, ఆడారి రవికుమార్, కోటిపల్లి శ్రీను, పలకా కాసులు, సూరిశెట్టి వికాస్, సయ్యద్ నాగూర్, ఉమ్మిన పైడిరాజు, రేబాక ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీ పెద్దలు రావాల్సిందే: సత్యవతి రాథోడ్



బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ ధర రూ.400కే అందజేస్తామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలలో ఏ నిర్ణయం తీసుకున్నా ఢిల్లీ పెద్దలు రావాల్సిందేనని, కానీ బీఆర్ఎస్ ఇక్కడి పార్టీయే అన్నారు. మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్‌కు మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఒక్కటి కాదు... పదకొండు అవకాశాలు ఇచ్చినా చేసిందేమీ లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు వంటి పథకాలు రాష్ట్రంలో తప్పా మరెక్కడా అమలు కావడం లేదన్నారు. 2014కు ముందు ఉన్న... ప్రస్తుతం ఉన్న మానుకోటను ఒక్కసారి బేరీజు వేసుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో మానుకోటను జిల్లాను చేసుకున్నామని, అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పుడైనా రైతుబంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు చేయాలనే ఆలోచన వచ్చిందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేవాళ్లం కాదని, ఇప్పుడు అక్కడే ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. మానుకోటలో 100 పడకల ఆసుపత్రిని 365 పడకల ఆసుపత్రి చేసుకున్నామన్నారు. మహబూబాబాద్‌కు కేసీఆర్ రూ.50 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించారన్నారు. ఈ పనులు పూర్తయితే మానుకోట రూపురేఖలు మారిపోతాయన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో సిలిండర్ ధర మూడింతలు పెరిగిందన్నారు.

# బీఆర్‌టీఎస్ నిరాశ్రయులకు జీవీఎల్ పరామర్శ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు అడివివరం గ్రామం సింహాచలం తొలి పావంచ ఎదురుగా ఉన్న స్థలంలోని ఇళ్లను రోడ్డు విస్తరణలో భాగంగా జీవీఎంసీ హఠాత్ గా కూల్చివేసిన నేపథ్యంలో నిరాశ్రయులైన వారిని బిజెపి ఎంపీ జీవీఎల్ పరామర్శించారు. ఏమాత్రం ముందస్తు సమాచారం లేకుండా , సమయాన్ని ఇవ్వకుండా దౌర్జన్యంగా తమ ఇళ్లను కూల్చివేసి సామాన్లను బయట పడవేసిన అధికారులు, మరియు అందుబాటులో లేకుండా పోయిన ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారిని పరామర్శించడానికి వెళ్లిన జీవీఎల్ రాకతో నిరాశ్రయులైన మహిళలు భోరున విలపించారు. ఏ ఒక్క నాయకుడు ఉదయం నుంచి పరామర్శించలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపి జీవీఎల్ వారిని ఓదారుస్తూ వారి పట్ల అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రవర్తన అమానుషమనీ నిరాశ్రయులైన వారికి న్యాయం జరిగేలా తాను ప్రయత్నిస్తానని , అవసరమైతే తాను ఈ విషయం పైస్థాయికి తీసుకువెళతానని తెలిపారు.

## రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు 27 వాహనాల పై కేసులు నమోదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీలలో రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించి తిరుగుతున్న వాహనములు, అధిక లోడుతో వాహన్నాని నడుపుతున్న వాహనాల పై మొత్తం 27 వాహనాల పై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు ఏ.ఎస్. గణేష్ మున్నిషా, సహాయక మోటారు వాహన తనిఖీ అధికార్లు, పి శిరీష, సుమన్ కుమార్, యం.ఎస్.వి ప్రకాశ్ రావు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పద్మావతి అమ్మవారికి కోట్ల విలువైన సారె

తిరుచానూరులో పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. నవంబరు 10న ప్రారంభమైన అమ్మవారి బ్రహ్మోత్సవాలు నేడు పంచమి తీర్థం, ధ్వజావరోహణంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పద్మావతి అమ్మవారికి విలువైన సారె పంపారు. సారెలో భాగంగా రూ.2.5 కోట్ల విలువైన బంగారు కాసుల మాల, యజ్ఞోపవీతం సమర్పించారు. కాసుల మాల బరువు 5 కిలోలు. ఈ సారెను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు భక్తులకు ప్రదర్శించారు. కాగా, ఈ సారెను భూమన, ధర్మారెడ్డి స్వయంగా తలపై మోస్తూ అమ్మవారికి ఆలయానికి తీసుకువచ్చారు.






## ప్రజా వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఆదేశించారు. గాజువాక మున్సిపల్ జోనల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 48 వినతులు అందాయి.

కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలం, తహశీల్దార్ శ్రీవల్లి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.












VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676